

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 13 | అక్టోబర్ | 2025 | పేజీలు : 21



## పేదల సంక్షేమం కోసం
# ప్రభుత్వం కృషి

గత ప్రభుత్వములో కంటే వేగంగా.. మెరుగ్గా ముఖ్య మంత్రి సహాయ నిధి డబ్బులు మంజూరు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు అందించిన మంత్రి సీతక్క




ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 12 మేజర్ న్యూస్ : ఆస్పత్రిపాలై ఆర్థిక ఊబిలో కూరుకుపోయిన ప్రజలకు ఆర్థిక చేయూత అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు. ములుగు క్యాంప్ కార్యాలయంలో ఆదివారం 48 మంది లబ్ధిదారులకు 63 లక్షల విలువ గల చెక్కులను ములుగు నియోజక వర్గంలోని పలు మండలాలకు చెందిన మిగతా 2లో..



# డిసిసి పీఠం దక్కేదెవరికో!

- జిల్లాల కు ఏఐసీసీ పరిశీలకులు
- అధ్యక్షుల నియామకం పై అభిప్రాయ సేకరణ
- ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ
- పార్టీ నగర అధ్యక్షుడి ఎంపిక పైనకూడా దృష్టి
- అందరికి ఆమోదం, పార్టీకి విధేయుడైన వ్యక్తి కే పట్టం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 12, మేజర్ న్యూస్, కాంగ్రెస్ పార్టీ సంస్థాగ తంగా మరింత బలోపేతం చేయడం పై అధిష్టానం దృష్టి సారించింది. ఎప్పుటి నుంచో పెండింగ్ లో ఉన్న డిసిసి అధ్యక్ష పీఠాల భర్తీకి కసరత్తు ప్రారంభించడంతో పార్టీ లో మళ్లీ సందడి మొదలైంది. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల ఖరారుకు సంబంధించి ఏఐసిసి పరిశీలకు లుగా నియమితులైన వారు జిల్లాలో, నియోజక వర్గాల నేతలతో సమావేశాలకు సిద్ధం అయ్యారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే మిగతా 2లో..

## పారదర్శకత, నిబద్ధత, సామర్థ్యం ఉండేలా నూతన అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ

ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్



హనుమకొండ, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: పారదర్శకత, నిబద్ధత, సామర్థ్యం ,కార్యకర్తల అభిమానం కలిగిన వారికే సముచిత స్థానం కాంగ్రెస్ పార్టీలో ఉంటుందని వరంగల్ ,హనుమకొండ జిల్లాల ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ అన్నారు. ఆదివారం మిగతా 2లో..



8 లో

## ఈటల రాకతో గులాబీపువ్వు లో గుబులు

ఈటల పై సోషల్ మీడియా వేదిక గా బిఆర్ఎస్ నాయకుల విమర్శలు

ఈటల వస్తె గులాబీపూలో వనుకుపుడుతుందా ?

ఈటలే టార్గెట్ గా ఎమ్మెల్యే,ఎంపీ రాజకీయం చేస్తున్నారంటూ గుసగుసలు

## రిమాండ్ లో ఉన్న ఖైదీ మృతి



2 లో

# ప్రయాణం నరకయాతన

ప్రధాన రహదారి గుంతల మయం

దుమ్మెత్తి పోస్తున్న ఇసుక లారీలు

అధికారులు, నాయకులు నిత్య ప్రయాణం చేస్తున్న పట్టించుకోని వైనం

రాత్రి పూట ఆదమరిస్తే అంతే

మరమ్మత్తు పనులైనా చేయాలని ప్రయాణికుల వేడుకోలు



5 లో

# డిసిసి పీఠం దక్కేదెవరికో!

మొదటి పేజీ తరువాయి..
డిసిసి అధ్యక్ష పదవి దక్కుతుందనే ప్రచారం జరుగుతుంది. ఏఐసిసి పరిశీలకులు ఈనెల 18 వరకు ఆయా నియోజకవర్గాల నేతలతో సమావేశం నిర్వహిస్తారని నేతలు తెలిపారు. రోజుకో నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలతో పాటు దరఖాస్తులు స్వీకరిస్తారు. నేడు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హనుమ కొండ జిల్లా స్థాయి ముఖ్య నాయకులు, ప్రతినిధులతో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నాయకులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. 14న పరకాల, 16న తూర్పు, 17న వర్ధన్నపేట, 18న నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.

### అభిప్రాయ సేకరణ..

ఏఐసిసి పరిశీలకులు ఆయా జిల్లాలోని నియోజకవర్గాల నేతలతో సమావేశాలు నిర్వహించి డిసిసి అధ్యక్షులుగా ఎవరిని నియమిస్తే బాగుంటుందని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను సేకరించనున్నారు. అదే విధంగా అధ్యక్షపదవులు ఆశిస్తున్న నేతల నుంచి ఈ నెల 18వ తేది దాకా దరఖాస్తులు స్వీకరించనున్నారు. వడబోత తరువాత ఒక్కో జిల్లాకు ఆరుగురి పేర్లతో ఈనెల 22 నాటికి అటు ఏఐసిసి కి ఇటు పిసిసి కి అందచేయనున్నట్లు నేతలు తెలిపారు. అనంతరం సీఎం ఇతర ముఖ్య నేతలు, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి, మంత్రులు, ఆయా జిల్లాల నుంచి ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులతో సంప్రదింపులు జరిపి సామాజిక వర్గాల వారీగా పార్టీ జిల్లా అధ్యక్ష పదవులను కేటాయించనున్నారు. మొత్తానికి త్వరలో డిసిసి అధ్యక్షులు ఖరారు కానున్నట్లు తెలుస్తోంది. కాగా తాశావహులు తాము చేసిన దరఖాస్తులో పార్టీకి అందించిన సేవలు, అనుభవం , గతంలో నిర్వహించిన బాధ్యతలు తదితర వివరాలను స్పష్టంగా పేర్కొంటూ బయోడేటా ఇవ్వాలని పరిశీలకులు సూచిస్తున్నారు.

# పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి



మొదటి పేజీ తరువాయి..



లబ్ధిదారులకు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత ప్రభుత్వములో ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొంది ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే ఏడాదిన్నర పట్టేదని, లక్ష ఖర్చు అవుతే కనీసం 20 వేలు కూడా వచ్చేవి కాదు కాని ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన నాటి నుంచి ఇప్పటివరకు ప్రతి పేదవాడికి చేయూతను అందించాలనే లక్ష్యం తో మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయలు ఖర్చు చేస్తే 40 వేలు తగ్గకుండా వేను వెంటనే నిధులు మంజూరు చేస్తూ పేదల పక్షాన వాళ్లకు ఆర్ధిక సాయం అందించడం జరుగుతుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిమాండ్ లో ఉన్న ఖైదీ మృతి

జనగామ జిల్లా సూర్య (ప్రతినిధి అక్టోబర్ 12 మేజర్ న్యూస్):జనగామ సబ్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఖైదీ మృతి చెందారు. దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి కి గ్రామానికి చెందిన మల్లేష్ సబ్ జైలులో బ్లీచింగ్ పౌండర్ తాగి ఆత్మ హత్యా యత్నం.గుర్తువప్పుడు కాకుండా చికిత్స కోసం జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన జైలు అధికారులు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో మల్లేష్ శనివారం మృతి. జైలు అధికారుల నిర్లక్ష్యమే నా భర్త మృతికి కారణం అంటూ సబ్ జైలు ముందు మృతుని కుటుంబసభ్యులు, గ్రామస్థుల ఆందోళన చేపట్టారు. జనగామ డీసీపీ కి భార్య వారాల హైమ ఫిర్యాదు చేశారు.

## పారదర్శకత, నిబద్ధత, సామర్థ్యం ఉండేలా

# నూతన అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి..
హనుమ కొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించారు. సమావేశంలో జిల్లాల అబ్జర్వర్ లుగా విచ్చేసిన దుర్గం భాస్కర్, మసూద్, రేణుక కో ఆర్డినేటర్ ఆదర్శ్ జైస్వాల్ తో కలిసి ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ మాట్లాడుతూ నూతన డీసీసీ అధ్యక్షుల నియామకం కోసం హనుమకొండ, వరంగల్ జిల్లాలో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ అభియాన్ ముఖ్యంగా జిల్లా కాంగ్రెస్ కమిటీలను బలోపేతం చేయడం కోసం అన్నారు. జిల్లా అధ్యక్షుల ఎంపిక విధానంలో పారదర్శకత, నిబద్ధత, సామర్థ్యం ఉండేలా పునఃసంఘటన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. డిసిసి అధ్యక్షులను ఎంపిక చేసే క్రమంలో పార్టీ కార్యకర్తలు, మాజీ పదవిదారులు, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, సివిల్ సొసైటీ సభ్యులు, సీనియర్ నాయకుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. అభియాన్ ద్వారా అధికారం కేవలం కొంతమందికి మాత్రమే పరిమితం కాకుండా ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలు, యువత వంటి అన్ని వర్గాలకు నాయకత్వావకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే ప్రతి పౌరుడు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయవచ్చునని తెలిపారు. వినయంతో, దూరదృష్టితో ప్రజల సమస్యల పట్ల నిబద్ధత కలిగిన నాయకులను సూచించాలని పేర్కొన్నారు. పార్టీ పునర్నిర్మాణంలో మీ పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అన్నారు.నూతన అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ ప్రతి నియోజకవర్గ ముఖ్య నేతలతో సంప్రదింపులు చేస్తామని తెలిపారు.ఈనెల 13 హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హనుమకొండ జిల్లా స్థాయి ముఖ్య నాయకులు, ప్రతినిధులతో , వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి నాయకులతో సమీక్ష సమావేశాలు ఉంటాయని వెల్లడించారు. ఈనెల




14 వ తేదీన డీసీసీ వరంగల్ లో మీడియా సమావేశం అనంతరం పరకాల నియోజవర్గ పరిధిలో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 16వ తేదీన తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో సమీక్ష సమావేశం, ఈనెల 17న వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈనెల 18 వ తేదీన నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ శ్రేణులతో సమావేశం ఉంటాయని తెలిపారు. మీడియా సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శిలు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈవి శ్రీనివాస్ రావు, మహిళా అధ్యక్షురాలు బంక సరళ, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ రూప్సి రాణి, డీసీసీ ఫ్రంటల్ చైర్మన్ లు విక్రమ్, వెంకట్, వెంకట్ రెడ్డి, శ్రవణ్, సాగరిక, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ దాస్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**ఘనంగా సీపీఐ నేత బిఆర్ భగవాన్ దాస్ 22వ వర్ధంతి**

**నివాళులర్పించిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని, మేయర్ సుధారాణి**

హనుమకొండ , అక్టోబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: బిఆర్ భగవాన్ దాస్ అందించిన స్ఫూర్తితో ముందుకు సాగుతామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ప్రముఖ కార్మిక నేత, సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ బిఆర్ భగవాన్ దాస్ 22వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జంక్షన్ లో గల భగవాన్ దాస్ విగ్రహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాస రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ భగవాన్ దాస్ రాజకీయ వారసులుగా తాము ఆయన చూపిన బాటలో ప్రజల హక్కుల సాధనకు పోరాటాలు నిర్మిస్తామన్నారు. భగవాన్ దాస్ దేశంలో సమసమాజం రావాలని కోరుకున్నారని, ఆయన ఆశించిన సమాజం కోసం కమ్యూనిస్టులు, అంబేద్కరిస్టులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు.నగరంలో అసంఘటిత రంగ కార్మికుల హక్కులతో పాటు పేదలకు ఇండ్ల స్థలాల కోసం భగవాన్ దాస్ పోరాడారని అన్నారు. నీతి,





నిజాయితీ, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం బిఆర్ అని కొనియాడారు. నగరంలో మరో వందేళ్ల అయినా భగవాన్ దాస్ సేవలను ప్రజలు మరిచిపోరని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎస్సారెస్పీ ప్రాజెక్టు రావడానికి పోరాడిన మహనీయుడు భగవాన్ దాస్ అని గుర్తు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కోసం పోచంపాడు ప్రాజెక్టు సాధన కోసం పోరాడారని అన్నారు. తాను 1987లో రాజకీయాలలోకి వచ్చిన కొత్తలో అండగా, అన్నగా నిలిచి తనకు అనేక సలహాలు, సూచనలు చేశారని గుర్తు చేసుకున్నారు. తనకు అనేక సలహాలు,సూచనలు ఇస్తూ రాజకీయంగా తన ఎదుగుదలకు సహకరించారని అన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ సాధన కోసం, ఆజంజాహీ పరిరక్షణ కోసం పోరాడిన ఘనత బీఆర్ దేనని అన్నారు. వరంగల్ లో అసంఘటిత రంగంలో గల ఆటో, హమాలీ, బీడీ, సినిమా వర్కర్స్ కార్మికుల హక్కుల కోసం సంఘాలను ఏర్పాటు చేసిన నిస్వార్థ నాయకులు భగవాన్ దాస్ అని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కర్ణాకర్, ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఎన్. అశోక్ స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం,మునిగాల బిక్షపతి, కొట్టెపాక రవి కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ స్వామి చరణ్,జోరిక రమేష్, డాక్టర్ బి. రాజ్ సిద్దార్థ, బీఆర్ లెనిన్, ఎస్సీయా నాయకులు నేదునూరి శ్రీహరి, సిపిఐ నాయకులు యేషబోయిన శ్రీనివాస్,మాలోతు శంకర్, జితేందర్, సంజయ్, సీనియర్ జర్నలిస్టు నాయకులు కె. అనిల్ గౌడ్,పొగాకుల అశోక్,గోకారపు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ఆదివారం వరంగల్ నగరంలోని చింతల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు కలెక్టర్ పల్స్ పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామాలు , పట్టణాలలో ప్రత్యేక పల్స్ పోలియో చుక్కలు వేసే కేంద్రాలను ఏర్పాటు చేసి జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.మొదటి రోజు ఎంపిక చేసిన కేంద్రాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆశా వర్కర్లు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. తరువాత రెండు రోజులు ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి ఆపోహ లకు, ఆస్కారం లేకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పల్స్ పోలియో కార్యక్రమమును నిర్వహించడం వలన పోలియో వ్యాధి కేసులు నమోదు కావడం లేదు అయినా మన పొరుగు దేశాలలో పోలియో కేసులు నమోదు అవుతున్నట్లు తెలుసుకొని ప్రభుత్వ ఆదేశాలతో దానికి అనుగుణంగా పట్టణ ప్రాంతాలలో సబ్ నేషనల్ ఇమినైజేషన్ కార్యక్రమమును నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లలే రేపటి దేశానికి సంపదని పిల్లల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం





చేయకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరినారు. గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలలో రక్తహీనత సమస్యలు ఉన్నట్లయితే వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా పరీక్షలు నిర్వహించుకుని తగిన చికిత్సలు చేయించుకోవాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వరంగల్ పట్టణ ప్రాంతంలో ఈ వ్యాక్సినేషన్ ఆదివారం నిర్వహిస్తున్నామని అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల బిడ్డ వరకు పల్స్ పోలియో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలంతా స్వచ్ఛందంగా తమ పోలియో వ్యాక్సినేషన్ తీసుకొని పిల్లలను నేడు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా ఇంటింటికి సర్వే నిర్వహించి మిస్సయిన ప్రతి బిడ్డకు వ్యాక్సినేషన్ వేయిస్తామని పేర్కొన్నారు.జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో సి కె ఎం, ఎంజీఎం ,చింతల్, దేశాయిపేట ,పోర్ట్ వరంగల్ ,కీర్తి నగర్ , రంగషాయిపేట, ఎస్ ఆర్ ఆర్ తోట ,కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు 101 వ్యాక్సినేషన్ సెంటర్ల ద్వారా బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ ట్రాన్సిస్ట్ పాయింట్ల ద్వారా 7 మొబైల్ టీం ల ద్వారా వ్యాక్సిన్ ఇస్తామని తెలిపారు. దీనికి సంబంధించిన కేంద్రాలలో సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు . అలాగే ట్రాన్సిస్ట్ పాయింట్లలో 24 గంటలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఆదివారం రాత్రి 12 గంటల 28 నిమిషాలకు వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్రారంభించామన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా పిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించాలని తెలిపారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో 35 వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, స్టేట్ అబ్జర్వేర్స్ డాక్టర్ ప్రసాద్, అశోక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ ,స్థానిక వైద్యాధికారి డాక్టర్ దిలీప్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు

# తరాలపల్లి బ్రాంచ్ రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ వారి 12వ వార్షికోత్సవం




కాజీపేట అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): దక్షిణ మధ్య రైల్వే లో పనిచేసే పదవి విరమణ పొంది నా తర్వాత తరాలపల్లి గ్రామంలో ఉన్న అందరూ అసోసియేషన్ గా ఏర్పడి 12 సంవత్సరాలు గడిచిన సందర్భంగా తరాలపల్లి బ్రాంచ్ రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి మల్లేష్ ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ప్రతి పెన్షనర్ విధిగా మన కార్యాలయానికి వచ్చి మన సభ్యులను కలిసి మాట్లాడుకోవడం మంచి చెడ్డలు తెలుసుకోవడం లాంటిది చేసుకోవాలని, ఎనిమిదవ వేతనం పెన్షనర్స్ కు కూడా వర్తింపజేయాలని, కొత్త పెన్షన్ విధానం రద్దు చేయాలని, ఫంక్షన్ హాల్లకు మెడికల్ సదుపాయాలు కల్పించాలని, మనకు రావాల్సిన 18 నెలల బియ్యాను కేంద్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ సహాయక కార్యదర్శి సిహెచ్ కొమ్మాలు, గౌరవ అతిథులుగా మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, ప్రత్యేక ఆహ్వానితులుగా డివిజనల్ అధ్యక్షులు బాబురావు, డివిజనల్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి దాసరి నాగేశ్వరరావు, రిటైర్డ్ పెన్షన్ అసోసియేషన్ కాజీపేట బ్రాంచ్ అధ్యక్షులు సంగమయ్య, కార్యదర్శి కెవి రావు, ఉపాధ్యక్షులు హరీష్ రెడ్డి, ఏ బాలయ్య, సహాయక కార్యదర్శి సత్యనారాయణ, తరాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి బి కొండయ్య, కోశాధికారి ఏ చంద్రమౌళి, డి యాదవ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎండి షబ్బీర్, కే యాదవ రెడ్డి, బి వెంకటేశ్వర్లు, జె కట్టమలు హాజరయ్యారు.




# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




హనుమకొండ, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం వారి కుటుంబాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. హనుమ కొండ లోని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసానికి చేరుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, తదితరులతో కలిసి దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులను రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతకుముందు రాష్ట్ర మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# కలెక్టరేట్ లో నేడు ప్రజావాణి కార్యక్రమం




వరంగల్, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో నేడు (సోమవారం) ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో ఉదయం 10.30 గంటలకు జరిగే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీలను స్వీకరించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.



# మీడియన్ లలో పచ్చదనం పెంపొందించేలా చర్యలు

### నగర మేయర్ గుండు సుధారాణి

### అదాలత్ సుబేదారి ప్రాంతాల్లో మీడియన్ ల పరిశీలన



హనుమకొండ టౌన్, అక్టోబర్ 12 ,మేజర్ న్యూస్ సూర్య: మీడియన్ లలో పచ్చదనం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఆదివారం హన్మకొండ పరిధి అదాలత్ సుబేదారి ప్రాంతాల్లో మేయర్ క్షేత్ర స్థాయిలో లో మీడియన్ లను పరిశీలించి సమర్ధవంతం గా చేపట్టుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగరాన్ని పచ్చదనం పరిచేలా చర్యలు చేపట్టాలని ప్రధాన రోడ్ల మధ్యలో ఉండే మీడియన్ ల పై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం గ్రీనరీ ఉండేలా చూడాలని తెలిపారు. పచ్చదనం కోసం గ్రీన్ బడ్జెట్ పేరిట 10 శాతం నిధులు వెచ్చిస్తున్నామని ఇందులో భాగం గా నర్సరీ లలో మొక్కలను పెంచడం తో పాటు వన మహోత్సవం లో భాగం గా మొక్కలను కూడా అందజేస్తున్నట్లు మేయర్ పేర్కొన్నారు. ఈ సందర్భం గా శానిటేషన్ తీరు ను పరిశీలించి సమర్ధవంతం గా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం లో హార్టికల్టర్ అధికారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన జక్కుల రవీందర్



కాజీపేట అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలో ని 62వ డివిజన్ సోమిడి మున్సిపల్ కమిటీ హాల్లో కార్పొరేటర్ చెప్పుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలలోపు బాల బాలికలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా చెప్పుల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు బాల బాలికలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. పోలియో చుక్కలకు రాలేని వారికి సోమిడి పీహెచ్సీ సిబ్బంది మరుసటి రోజు ప్రతి ఇంటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది. అందుబాటులో లేని వీలు కానీ చిన్నపిల్లల తల్లిదండ్రులు ఆరోగ్య శాఖ నుండి వచ్చే ద్వారా తమ పిల్లలకి పోలియో చుక్కలు వేయించుకోవచ్చని ప్రైమరీ పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాలను కూడా ఆరోగ్య శాఖ సిబ్బంది సందర్శిస్తూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని అన్నారు.

# సంవత్సర కాలంగా మూతబడ్డ ఆధార్ సెంటర్లు...ఇబ్బంది పడుతున్న ప్రజలు

### కొత్తగా ఆధార్ దరఖాస్తులు, మార్పులు,

### నర్సంపేటకు పరుగులు పెట్టే పరిస్థితి

### వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు

చెన్నారావుపేట అక్టోబర్ 12 మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాలు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడు తున్నారు. సంవత్సర కాలం నుంచి ఈ పరిస్థితి దాపరించింది. స్థానిక గ్రామపంచాయతీ పరిది లో రెండు ఆధార్ సెంటర్లు నడిచేవి. వాటిలో నమోదు పక్రియలో కొన్ని పొరపాట్లు దొర్లడం మూలంగా ఆపరేటర్లను




తొలగించారు. వారి స్థానంలో తిరిగి కొత్తవారిని నియమించాల్సి ఉన్నా అందుకోసం జిల్లా ఆధార్ కేంద్రం యూఐడీ నిర్వాహకులు ముందుకు రాకపోవడంతో ఈ సమస్య వెంటాడుతున్నది. నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న నర్సంపేటకు వెళ్లాల్సిందే కొత్త ఆధార్ కార్డుకు దరఖాస్తు, చేర్పులు, మార్పులు చేసుకోవడానికి నర్సంపేటకు వెళ్లాల్సింది అక్కడకు వెళ్లినా పనులు త్వరితగతిన కావడం లేదు. పొద్దస్తమానం ఎదురు చూడాల్సి వస్తున్నది. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ పథకాల నేపథ్యంలో ముందు చూపుగా ప్రతి కేంద్రంలో ప్రజలు బారులు తీరుతున్నారు. దాంతో ఈ మండల వాసులు దూర ప్రాంతాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని మూతపడిన ఆధార్ కేంద్రాలను తెరిపించడమా లేక ప్రత్యామ్నాయంగా ఏదైనా ఏర్పాటు చేయడమా చేయాలని పలువురు కోరుతున్నారు.

# పల్స్ పోలియో మనందరి సామాజిక ఆరోగ్య బాధ్యత

### ప్రతి ఒక్కరు పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### జీఎంఎచ్ హనుమకొండలో పల్స్ పోలియో ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని, మేయర్, కలెక్టర్, కమిషనర్

హనుమకొండ, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: పోలియో భారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నగర మేయర్ గుండు సుధారాణి, కూడ చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ 0–5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం అనేది మన దేశ ఆరోగ్య రంగంలో ఒక ఎంతో ముఖ్యమైన కార్యక్రమం అని పేర్కొన్నారు. భారతదేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా ఎన్నో ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాయని తెలిపారు. కార్యక్రమం ద్వారా మనం చిన్నారులకు జీవితాంతం ఆరోగ్యాన్ని అందించగలుగుతామని తెలిపారు. తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలంటే రెండు చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఒక్కో కుటుంబం, ఒక్కో చిన్నారి కూడా ఈ కార్యక్రమం నుండి మిగలకుండా ఉండాలి. మన పిల్లల పట్ల ఇది మన బాధ్యత మాత్రమే కాదు ఒక సామాజిక బాధ్యత కూడా అని తెలిపారు.ప్రభుత్వం , ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమాన్ని ఎంతో విస్తృతంగా చేపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్, అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్స్, బస్ స్టేషన్లు, కాలనీలు ఇలా ప్రతి చోట కూడా పోలియో బూత్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలియోని పూర్తిగా నిర్మూలించాలంటే – మనం అందరం కలిసి పనిచేయాలన్నారు. అనంతరం హాస్పిటల్ లో మెటర్నటి వార్డును సందర్శించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈవి శ్రీనివాస్ రావు, డి ఎం హెచ్ ఓ అప్పయ్య, సూపరెండెంట్ విజయ లక్ష్మి, సీనియర్ నాయకులు సేయింట్ పాల్, ఆనంద్ తదితరులు ఉన్నారు.







# ప్రయాణం నరకయాతన



ప్రధాన రహదారి గుంతల మయం

దుమ్మెత్తి పోస్తున్న ఇసుక లారీలు

అధికారులు, నాయకులు నిత్య ప్రయాణం చేస్తున్న

పట్టించుకోని వైనం

రాత్రి పూట ఆదమరిస్తే అంతే

మరమ్మత్తు పనులైనా చేయాలని ప్రయాణికుల వేడుకోలు



మంగపేట, అక్టోబర్ 12, సూర్య (మేజర్ న్యూస్):అధికలోడ్ ఇసుక లారీల కారణంగా ప్రధానరహదారి అంత గుంతల మయంగా మారి ప్రయాణం చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఏటూరునాగారం బూర్గంపహాడ్ పై నిత్యం ఇసుక లారీలు అధిక లోడ్ తో వెళుతుండటం కారణంగా గుంతలు పడి బ్రాహ్మణపల్లి చెక్ పోస్ట్ నుంచి ఏటూరునాగారం వరకు ఎక్కడ చూసిన రోడ్డు ధ్వసం అయి పెద్ద పెద్ద గుంతలు పడి వాహనదారులు ప్రయాణం





చేయాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. ముఖ్యంగా కమలాపురం ఏటూరునాగారం అడవిలో ప్రధాన రహదారిపై శవాల కోసం తీసిన గుంతల మాదిరి దర్శనం ఇస్తున్నాయి. కొత్తగా ఈ రహదారి వెంట ప్రయాణం చేసే వాహన దారులకు మాత్రం చుక్కలు కనిపిస్తున్నాయి. రాత్రి పూట ప్రయాణంలో కొంచం ఆదమరచిన ప్రమాదం తప్పదని పలువురు వాహదారులు అంటున్నారు. దీనికి తోడు ఇసుక లారీల దుమ్ముతో ద్విచక్ర వాహనదారులకు ప్రయాణం చేయలేని పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పట్టించుకోని నాయకులు, అధికారులు

మేము నాయకులం అంటూ గళ్ళా ఎగురవేసుకుని తిరగడం తప్ప ప్రజల, ప్రయాణికుల ఇబ్బందుల పట్టించుకునే వారులేరంటు పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఈ రహదారి వెంట నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తిరుగుతున్న తమకేమి తెలియనట్టు పట్టించుకొక పోవడం బాధకారం. కనీసం ప్రధాన రహదారిపై మరమ్మత్తు పనులు సైతం చేపించకుండా, నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంపై ప్రజలు, ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై ద్రుష్టి సారించాలని ప్రజలు, ప్రయానికులు కోరుతున్నారు.

### మరమ్మత్తు పనులు చేపిస్తాం

### ఆర్ఎండ్‌బి డిఈ శ్యామ్

ఒక వారంలో మరమ్మత్తు పనులు చేపిస్తామని, ప్రధాన రహదారిపై పడ్డ గుంతలను పూడ్చి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటాం.

### వెంటనే అధికారులు స్పందించి గుంతలు పుడ్చాలి

### ఎస్ ఎఫ్ ఐ మండల ఉపాధ్యక్షులు చెట్టుపల్లి చందు



ప్రధాన రహదారిపై గుంతల కారణంగా ప్రయాణనికులు, వాహనదారులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే గుంతల కారణంగా చాలామంది ప్రమాదాలకు గురైనారు. రాత్రి పూట ప్రయాణం కత్తిమీద సాములా అయింది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి, వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు చేపించాలి. ఎఫ్ ఐ మండల ఉపాధ్యక్షులు చెట్టుపల్లి చందు

# బీసీ రిజర్వేషన్ల పై ప్రభుత్వాలు చొరవ చూపాలి

**స్థానిక సంస్థలు ఎన్నికలు జరగక కుంటుపడుతున్న అభివృద్ధి**

**ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సీట్లు గెలిపించుకోవాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**




భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 12 మేజర్ న్యూస్ సూర్య:బీసీ రిజర్వేషన్ల పై ప్రభుత్వాలు చొరవ చూపాలని రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక సుమారు రెండు సంవత్సరాలు గడుస్తుందని, ఎన్నికలు జరగక గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని వెంటనే ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొరిమి రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు పదవి కాలం పూర్తయి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తుందని దీంతో అభివృద్ధి ఆగిపోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించడంతో రిజర్వేషన్లు 50 శాతం మించారాదని హైకోర్టు స్టే విధించడంతో ప్రస్తుతం ఎన్నికలు వాయిదా పడ్డాయ న్నారు. దేశంలో 65శాంతం బీసీలు ఉన్నారని ప్రభుత్వం దానికి 42 శాతం రిజర్వేషన్ కేటాయించడంతో కోర్టు జోక్యం చేసుకొని రిజర్వేషన్లు 50 శాతం మించరాదని నిబంధనలు ఉన్నాయని దీంతో రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ ఆగిపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేదంటే కాంగ్రెస్ కు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్ కోసం సుప్రీంకోర్టుకు వెళ్లడం అనేది కాలయాపన తప్ప మరేం లేదన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులు లేక గ్రామాలు, మున్సిపాలిటీల కాల పరిధి ముగిసి సుమారు రెండు సంవత్సరాలు అవుతుందని, రాష్ట్రానికి రావలసిన నిధులు రాక అభివృద్ధి స్తబ్దతగా మారిందన్నారు. బీసీ రిజర్వేషన్ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీగా స్థానిక సంస్థ ఎన్నికల్లో జిల్లాలో రేగొండ, చిట్యాల, మొగుళ్లపల్లి, భూపాలపల్లి మండలాల్లో పోటీ చేయడం జరుగుతుందని ఎంపీటీసీ జెడ్పిటిసి సర్పంచులు అధిక స్థానాలు గెలుచుకునే విధంగా మా ప్రయత్నం ఉంటుందన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులేనని పోరాటాలు నిర్వహించే పార్టీలను ప్రజలు ఆదరించాలని ఈ సందర్భంగా రాజ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్,క్యాతరాజ్ సతీష్,కోరిమీ సుగుణ,గంగసరపు శ్రీనివాస్ ,నేరెళ్ల జోసెఫ్ ,గోలి లావణ్య ,మహేశ్,పీక రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మోసాలు ప్రజలకు వివరించాలి

**బిఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు - గుర్రం రఘు**

గీసుగొండ అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య)ఎన్నికల్లో సాధ్యం కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని మండల సమన్వయ కమిటీ సభ్యులు గుర్రం రఘు అన్నారు.ఆదివారం మండలంలోని అనంతారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దనేకుల వెంకటేశ్వర్లు(మాజీ సర్పంచ్),అనంతరం గ్రామ మహిళా అధ్యక్షులు గుర్రం అహల్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ మండల సమన్వయ కమిటీ సభ్యులు ఏనుమాముల మాజీ మార్కెట్ డైరెక్టర్ గుర్రం రఘు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు రూ.2500, వృద్ధులకు 4వేలు,రైతు భరోసా కింద ఒక కుటుంబానికి 76వేలు,నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు అని,షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి ఆడబిడ్డలకు తులం బంగారం,విద్యార్థులకు స్కూటీ,విద్యా భరోసా కార్డ్ ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పి 22 నెలలు అవుతున్న ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదు అని అన్నారు.కాంగ్రెస్ చేసిన మోసాలు మహిళలకు,రైతులకు,విద్యార్థులకు,వృద్ధులకు వివరించినట్లు తెలిపారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి గ్రామానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అనంతారం బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మంద సృజన్,అనంతారం గ్రామ మాజీ సర్పంచ్ సులిగే ఎల్లమ్మ,సోమ అరుణ,సోమ భాగ్యమ్మ, మంద సరోజన,గాడి పెల్లి సరోజన,గుర్రం మణెమ్మ, గుర్రం వేమల,కందికొండ స్వరూప, కందికొండ అరుణ,గుర్రం సరస్వతి, గుర్రం వేదవతి,షాహిద,దూదే మంజుల,పాల్గొన్నారు.

# కొత్తకోట రచనలు సామాజిక మార్పు కలిగిస్తాయి

## కేంద్ర సాహితీ అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 12, మేజర్ న్యూస్: కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి రచనలు సామాజికంగా మార్పు కలిగించే విధంగా ఉన్నాయని కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ తెలిపారు. మిత్ర మండలి అధ్వర్యంలో విశ్రాంత ఐపిఎస్ అధికారి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి రచించిన ''పుంజు తోక'' సంపుటి అవిష్కరణ సభను ఆదివారం హన్మకొండలోని వాగ్దేవి కళాశాలలో సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ ముఖ్య అతిధిగా పాల్గోన్న కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వల చేశారు. అనంతరం అంపశ్య నవీన్



చేతుల మీదుగా కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డి రచించిన ''పుంజు తోక'' సంపుటిని అవిష్కరించారు. ఈ సందర్భంగా అచార్య బన్న అయిలయ్య, నాగిళ్ళ రామశాస్త్రి, వి.ఆర్ విద్యార్థి పుంజు తోక సంపుటిలోని కవితలపై వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ విశ్లేషణాత్మకంగా వివరించారు. అనంతరం ముఖ్య అతిధి అంపశయ్య నవీన్ మాట్లాడుతూ కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డి రచించిన ''పుంజు తోక'' సంపుటిలోని సామాజిక స్పూర్తి కలిగించే రీతిలో కవితలు ఉన్నాయని తెలిపారు. కొత్తకోట కవితలు అభ్యుదయ రచనలుగా ఉన్నాయని శ్రీనివాస్ రెడ్డి ని అభ్యుద కవిగా భావిస్తున్నానని , సుధీర్ఘ కాలం పోలీస్ శాఖలో తాను పనిచేసిన తన గురించి ఈ సంపుటిలో ప్రస్తావించకపోవడం గమనార్హమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ సంపుటి పూర్తిగా నవరసాలతో కూడిన వుందని, పోలీసులను కూడా చులకనగా చూడవద్దని, వారుసైతం ప్రాణత్యాగాలు చేస్తూ దేశ సేవ చేస్తున్నవారే అంటూ సంపుటిలో కొత్తకోట చక్కగా వివరించడం జరిగిందని అన్నారు. సమాజాన్ని పరిశీలించి, సమాజంలో జరుగుతున్నటువంటి మానవనీయమైన సంఘటనలపై చలించి,స్పందించే మనస్సు ఉన్నవారు, తన భావాలను అక్షర రూపంలో రూపంలోకి మార్చగలిగిన వారే కవితలు, నవలలు వ్రాయగలరని తెలిపారు. రాబోవు రోజుల్లో కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డి ద్వారా మరిన్ని అభ్యుదయ రచనలు రావాలని అంపశయ్య కోరారు. విశ్రాంత ఐపిఎస్ అధికారి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ నాకు ప్రత్యేక అనుభూతులను మిగిల్చిందని ,నేను ఇక్కడ ట్రైనింగ్ ఏఎస్పీగాపనిచేయడంతో పాటు ఇదే జిల్లా ఏస్పీగా పనిచేసే భాగ్యం తనకు కలిగిందని తెలిపారు. విద్యార్థి దశ నుండి కవితలు రాయడం అలవాటని, నేను వ్రాసిన కొన్ని అనాడే ప్రచురితం అయ్యాయని చెప్పారు. పోలీస్ అధికారి అయ్యాక నా అనుభవాలను కేవలం నావరకు మాత్రమే పుస్తకంలో



వ్రాసుకునేవాడినని ఈ పుస్తకం రాయడంలో ఎంతో మంది శ్రీశ్రీ,చలం, కాళోజీ లాంటి కవులతో పాటు సినీ దర్శకులు సత్యజిత్రే, నర్సింగరావు లాంటి నాకు స్పూర్తి నిచ్చారాని తెలిపారు. ముఖ్యంగా సాహిత్యమనేది సంస్కరం అందించడం మానవ విలువలను కాపాడుతుందని కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.చివరగా కార్యక్రమములో వరంగల్ సాహిత్యవేత్త మల్యాల మనోహర్ రావు కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డితో ఉన్న పరిచయాన్ని తెలియజేస్తూ ముగింపు ప్రసంగాన్ని చేశారు. ఈ కార్యక్రమములో ట్రై సిటికి చెందిన సాహిత్యవేత్తలతో పాటు, పోలీస్ అధికారులు, ఉద్యోగులు, పాల్గోన్నారు.





## కార్లు,ద్విచక్ర వాహనాల తనిఖీ



గీసుగొండ అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ గొర్రెకుంట క్రాస్ ప్రధాన కూడలిలో గీసుగొండ సిఐ డి.విశ్వేశ్వర్ తో పాటు ఎస్ఐ కుమార్ వాహనాలను ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా సిఐ విశ్వేశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు తప్పని సరిగా వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని,ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనదారులు మద్యం సేవించి ప్రయాణాలు చేయకూడదని,ఒకవేళ మద్యం సేవించి లేదా వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు లేకుండా ప్రయాణం చేస్తూ పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో వాహనాలకు సంబంధించిన పత్రాలు లేని వారిపై,మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులపై కేసులు నమోదు చేసినట్టు సిఐ డి.విశ్వేశ్వర్ తెలిపారు.తనిఖీల్లో గీసుగొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బొగ్గు టిప్పర్ ట్రాన్స్ పోర్ట్ కిరాయిలు వెంటనే పెంచాలి



**కొయ్యూరు ప్రదాన రహదారి పై బొగ్గు టిప్పర్ యజమానుల ధర్నా**

**ఒక్కో టిప్పర్ కు వచ్చే కిరాయి మెయింటనేన్స్,**

**డీజిల్ ఖర్చులకు చాలడం లేదు**

**ట్రాన్స్ పోర్ట్ యజమానులు స్పందించకుంటే ఆందోళనలు**

**ఉధృతం చేస్తామని వెల్లడి**

మల్హర్, అక్టోబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసీపీ బ్లాక్ 01 నుండి కెటిపిపి చెల్పూర్ పవర్ ప్లాంట్ కు బొగ్గు రవాణా చేస్తున్న బొగ్గు లారీ టిప్పర్ల కిరాయిలు వెంటనే పెంచాలని మల్హర్ రావు మండల టిప్పర్ అసోసియేషన్ యజమానులు ఆదివారం మండలంలోని కొయ్యూర్ ప్రదాన రహదారి పై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ తాము ఎనిమిదేళ్ళుగా బొగ్గు రవాణా చేస్తున్నామని తెలిపారు. పెరిగిన డీజిల్, మెయింటనేన్స్, డ్రైవర్ జీతాలకు అనుగుణంగా కిరాయిలు పెంచాలని ఎన్నోసార్లు కోరినప్పటికి ట్రాన్స్ పోర్ట్ యజమానులు పెడ చెవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాడిచర్లలో భూములు కోల్పోయి ఉపాది లేక మోటార్ ఫీల్ ఎంచుకున్న మాకు ఎనిమిదేళ్ళుగా చార్జీలు పెంచక ఇచ్చే కిరాయిలు గిట్టుబాటు కాకా అప్పుల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో టిప్పర్ యజమాని నెల నెలా ఈఎంఐ కట్టలేక భార్య పిల్లలను పోషించలేక రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఒక్కో టిప్పర్ కు వచ్చే కిరాయి ఖర్చులు, మెయింటనేన్స్ డీజిల్, డ్రైవర్ జీతాలు చాలక ఇబ్బందులు పడుతున్నామని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ చార్జీలు పెంచక మా పొట్టలు కొడుతూ ఇబ్బందులకు గురి చేస్తు రోడ్డున పడే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ట్రాన్స్ పోర్ట్ యజమానులతో పాటు అధికారులు, ప్రభుత్వం, ఏఎమ్మార్, జెన్కో అధికారులు తమ సమస్యల పరిష్కరించే విధంగా చొరవ తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని వెల్లడించారు.

# రేవంత్ రెడ్డి సర్కార్ సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తుంది



**కార్యకర్తలు బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది**

**ఆసక్తి ఉన్నవారు డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోవాలి**

**బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు బీసీలపైన కపట ప్రేమ చూపిస్తున్నాయి**

**మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





స్టేషన్ ఘనపూర్, అక్టోబర్12,మేజర్ న్యూస్(సూర్య): సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ఆదివారంస్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో సంగతన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డిసిసి అధ్యక్ష పదవి ఎన్నిక కొరకు ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఏఐసిసి పరిశీలకులు దేబాసిస్ పట్నాయక్, టీపిసిసి పరిశీలకులు షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, ఎండి అవేజ్, శ్రీకాంత్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో డిసిసి అధ్యక్ష పదవిపై ఆసక్తి ఉన్న నాయకుల నుండి పిసిసి పరిశీలకులు దరఖాస్తులు స్వీకరించారు. అలాగే నియోజకవర్గ నాయకుల నుండి అభిప్రాయాలను సేకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో పిసిసి పరిశీలకులు దేబాసిస్ పట్నాయక్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పార్టీ పదవుల ఎన్నిక పారదర్శకంగా జరగాలని ఒక మంచి సంప్రదాయాన్ని కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు. ఏ పార్టీకి అయినా కార్యకర్తలే పునాది అని, అలాంటి కార్యకర్తలు బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందని అన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం బలంగా ఉన్నప్పుడే పార్టీ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నిలబడగలుగుతుందని తెలిపారు. ఎంపిక అదేవిధంగా ఎన్నిక విధానంపై పార్టీ నిర్మాణం జరుగుతుందని వెల్లడించారు.బీసీలపైన బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు కపట ప్రేమను చూపిస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ బీజేపీ మంత్రులు, ఎంపీలు బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకం అని ప్రకటించే ధైర్యం ఏ పార్టీకి అయినా ఉందా అని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసే రోజు ఖచ్చితంగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. విప్లవాత్మక నిర్ణయాలు, విప్లవ ఉద్యమాలు విజయం సాధించడంలో ఆలస్యం అయినా చివరికి తప్పక విజయం సాధిస్తాయని అన్నారు. విప్లవ ఉద్యమాలకు పేటెంట్ వచ్చినట్లుగా బిసి రిజర్వేషన్ ల పేటెంట్ సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధికి ప్రతిపక్ష పార్టీలు సహకరించడం లేదని అన్నారు. అభివృద్ధిలో ఆడుగడుగునా అడ్డుకాలు వేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి తెలంగాణ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ఒక్క రూపాయి కేటాయించలేదని అన్నారు. అసలు తెలంగాణ ఏర్పడడమే బిజెపికి ఇష్టం లేదని, తల్లిని చంపి బిడ్డను బతికించారు అని మోడీ చేసినా వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ తెలంగాణ వనరులను దోచుకుందని విమర్శించారు. విచ్చలవిడిగా భూ కబ్జాలు, అవినీతికి పాల్పడి వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నారని ద్వజమెత్తారు. కేసీఆర్ కుంగిపోయిన కాళేశ్వరం కట్టారని, పిసి ఘోష్ కమిషన్ కేసీఆర్, హరీష్ రావు లను దోషులుగా నిలబెట్టిందని అన్నారు కేటీఆర్ ఈ కార్ రేస్ కేసులో ఉండగా, కవిత మద్యం కుంబకోణంలో జైలుకు వెళ్లి వచ్చారని ఇలా వాళ్ళు చేసిన పాపాలకు కేసులు,కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ఏద్దేవా చేశారు. ఇప్పుడు దొంగే దొంగ అన్నట్లుగా బిఆర్ఎస్ వ్యవహరించడం, కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు. సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, 21వేల కోట్ల రుణ మాఫీ, 9వేల కోట్ల పెట్టుబడి సాయం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళని, ప్రభుత్వంపై జరుగుతున్న దాడిని ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఖండించాలని సూచించారు. గత ప్రభుత్వం, ఎమ్మెల్యే ఏ విధంగా పని చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే ఏ విధంగా పని చేస్తున్నారు అనే విషయాన్నీ ప్రజలకు వివరించాలని తెలిపారు. అన్నింటిని మర్చిపోయి నియోజకవర్గంలో పార్టీని పునర్ నిర్మాణం చేసుకుందామని, పార్టీ బలోపేతానికి అందరం కుటుంబ సభ్యులుగా కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పక అమలు అవుతాయని ఆరోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో మన రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్లు లావణ్య శిరీష్ రెడ్డి, శివ రాజ్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్లు, సమన్వయ కమిటీసభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు జడ్జి గవాయి పై దాడి చేసిన లాయర్‌ను అరెస్టు చేయాలి

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ప్ల కార్డ్స్ తో నిరసన**

**పీఎం నరేంద్ర మోడీ, కేంద్ర రక్షణ శాఖ**

**మంత్రి అమిత్ షా లు రాజీనామా చేయాలి**

**అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య**



టేకుమట్ల అక్టోబర్ 12 మేజర్ న్యూస్ సూర్య: భారతదేశ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయి పైకి ఓ మతోన్మాద లాయర్ రాకేష్ కిషోర్ బూటు విసిరేసి దాడి చేయడం ప్రజాస్వామ్య రాజ్యాంగం పైన జరిగిన దాడిగానే బావిస్తూన్నామని , అతనిపై దేశద్రోహం, క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు.ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ అరకొండ రాజయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్ల కారడ్స్ పట్టుకొన నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ ఆవార్డు గ్రహీత పుల్ల మల్లయ్య మాట్లాడుతూ భారతదేశ అత్యున్నతమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయి పైకి సీనియర్ అడ్వకేట్ రాకేష్ కిషోర్ షూ విసిరి దాడికి ప్రయత్నించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు . ఈ సంఘటనను అంబేద్కర్ యువజన సంఘం తో పాటు ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయి పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిశోర్ పై దేశ ద్రోహం క్రిమినల్ కేసులు పెట్టి, అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. . నిమ్న జాతి వర్గానికి చెందిన భారత సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గా పని చేయడం ఇష్టం లేదని ,దీని వెనుక మతోన్మాద , మనువాద ఆర్ఎస్ఎస్ వ్యక్తులు ఉన్నారని భావిస్తున్నామన్నారు. రాకేష్ కిషోర్ అనే అడ్వకేట్ సభ్యత సంస్కారం లేకుండా షూ విసిరి అవమాన పర్చిన ఆ వృత్తికే గౌరవం లేకుండా చేశాడన్నారు. ఈ దాడి ప్రజాస్వామ్య రాజ్యాంగంపై జరిగిన దాడిగా మేము భావిస్తున్నామన్నారు . ఇప్పుడు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ప్రధాన న్యాయమూర్తి పై దాడి జరిగింది రాబోయే రోజుల్లో సామాన్యులకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు చెందిన వారందరూ ఏకమైతేనే రాబోయే రోజులో మనువాద శక్తులను అరికట్టగలమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వమే చూసుకోవాలని తెలిపారు. దీనికి పూర్తి బాధ్యత వహించి భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి అమిత్ షా ఈ సంఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ తమ పదవులకు రాజీనామా చేసి ప్రపంచంలో కెల్లా అతిపెద్ద ప్రజాస్వామ్య భారత రాజ్యాంగాన్ని కాపాడుతామని నిరూపించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారపెల్లి కొంరయ్య జిల్లా ప్రచార కార్యదర్శి రాజేందర్ మండల ఉపాధ్యక్షులు పారన్నంది రాములు ఆరకొండ రాకేష్ కొండ్ర పైడి మిట్టపెల్లి రవి బచ్చల రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## మరియపురంలో ఘనంగా పోచమ్మ బోనాలు

గీసుగొండ అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని మరియపురం గ్రామంలో గ్రామ దేవత పోచమ్మకు ప్రజలు బోనమెత్తారు. ఆదివారం గ్రామంలో ప్రతీ ఇంటి నుంచి బోనం తయారుచేసుకొని మహిళలు ఆలయానికి తరలివెళ్లారు.అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. యువకుల కేరింతలు మధ్య బోనాలు, ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు .ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని మొక్కుకున్నారు.ప్రతి సంవత్సరం ఆనవాయితీ ప్రకారం దీపావళి పండుగకు ముందుగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

# ఈటల రాకతో గులాబీపువ్వు లో గుబులు



కమలాపూర్ అక్టోబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక మంత్రి గా పని చేసి రాష్ట్ర ప్రజల మన్ననలు పొందిన ఈటల రాజేందర్ పై అనేక కుట్రలు చేసి 2018 ఎన్నికల్లో ఆయనను ఒడగొట్టాలని చూసిన అదే పార్టీకి చెందిన సహచర మంత్రుల చెంప చెళ్లుమనిపించారు. అలా రెండవ సారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు నెలల వరకు మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయలేదు. ఈటల మంత్రి పదవి రాకూడదు అని అనేక ప్రయత్నాలు చేసిన కూడా ఈటల కు మంత్రి పదవి ఇవ్వకుంటే రాష్ట్రం మొత్తం అట్టుడికిపోతుందని గమనించి కేసీఆర్ వైద్య ఆరోగ్య శాఖ పదవి ఆయనకు కేటాయించారు. ఈటల ను డౌన్ చేయాలని చూసిన ప్రతి సారి ఆయన వ్యతిరేకులు బొక్కబొర్ల పడుతూనే ఉన్నారు. ఈటల వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పదవిని చేపట్టిన కొద్ది రోజులకే కరోనా వైరస్ భారత్ ను అంటుకుని తెలంగాణ కు చేరుకున్న సమయంలో ఈటల రాజేందర్ సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని ముందుకు నడిచారు. సీఎం తో సహా సహచర మంత్రులు సైతం ఫామ్ హౌస్ లకు పరిమితం అయితే ఈటల ఒక్కరే ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలనే భావనతో ఇంటిని వదిలి బయట అడుగుపెట్టారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో నిత్యం సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు సూచనలు చేస్తూ వచ్చారు. కరోనా వచ్చింది అంటే చావడమే అనే భయంతో బ్రతుకుతున్న ప్రజలకు భరోసా కల్పించడం కోసం రాష్ట్రం మొత్తం తిరుగుతూ ఆసుపత్రులను సందర్శించి కరోనా వచ్చిన వారి వద్దకు వెళ్లి వారిలో ధైర్యం నింపారు. ఇంటి కుటుంబ సభ్యులు సైతం దగ్గరకు రాని సమయంలో ఈటల ధైర్యం చెప్పడంతో ఎంతో మంది ప్రాణాలను కాపాడిన వారు అయ్యారు. ఇలా కూడా ఈటల కు పేరు వస్తుందని గ్రహించిన కొంతమంది చీడ పురుగులు ఆయనను పార్టీ నుండి బయటకి పంపడం కోసం కుట్రలు చేసి భూములు కబ్జా చేశాడని ఆరోపణలు చేస్తూ మంత్రి పదవి నుండి తప్పించారు. దాంతో మనసు విరిగిన ఈటల పార్టీకి,ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీ పార్టీలో చేరారు. దీంతో హుజురాబాద్ లో ఉప ఎన్నికలు అనివార్యం అయ్యాయి. ఈటల రాజేందర్ బీజేపీ లోకి రావడంతో పార్టీకి కొండంత బలం పెరిగినట్టు అయింది. ఉప ఎన్నికల గెలుపు తరువాత జాతీయ అధిష్ఠానం దృష్టిలో పడిన ఈటల పై బీజేపీ లోని ఓ కీలక నేత కన్నుపడింది. ఎక్కడ తన ఎదుగుదలకు

**ఈటల పై సోషల్ మీడియా వేదిక గా బిఆర్ఎస్ నాయకుల విమర్శలు**

**ఈటల వస్తె గులాబీపూలో వనుకుపుడుతుందా ?**

**ఈటలే టార్గెట్ గా ఎమ్మెల్యే,ఎంపీ రాజకీయం చేస్తున్నారంటూ గుసగుసలు**



అడ్డువస్తాడో అని పార్టీలో ప్రాధాన్యం తగ్గించడం కోసం కంటి మిద కునుకులేకుండా పని చేస్తూ వస్తున్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని అధిష్టానం ప్రకటించడంతో ఈటల సిఎం కుర్చీకి ఎక్కడ అడ్డు వస్తాడేమో అని హుజురాబాద్ లో ఆయనను ఓడించడం కోసం ఆ నేత కారు నేతతో కాళ్ళు కదిపాడు అనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎవ్వరు ఊహించని రీతిలో ఎమ్మెల్యే గా కౌశిక్ రెడ్డి గెలిచారు. ఎమ్మెల్యే గా ఆ నేత ఓటమి కన్న ఈటల ఓటమినే బాగా ఆస్వాదించారు అని అప్పట్లో గుసగుసలు వినిపించాయి. ఆ తరువాత వచ్చిన లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్గిరి స్థానం నుండి పోటీలో ఈటల ను నిలిపేందుకు అధిష్ఠానం మొగ్గు చూపిన గెలిస్తే మళ్ళీ ఎక్కడ కేంద్రంలో మంత్రి పదవి అడ్డువస్తాడొ అని టికెట్ రాకుండా తీవ్ర ప్రయత్నాలు చేసిన ఎట్టకేలకు ఈటల కే టికెట్ వచ్చింది. బీజేపీలో ఉన్న ఎంపీ లలో అత్యధిక మెజార్టీ తో గెలిచిన వారిలో ఈటల ముందు వరుసలో ఉన్నారు. ఈటల రాకతోనే బీజేపీ పార్టీ తెలంగాణ లో ఊపందుకుంది అని అనేక మంది మేధావులు, విశ్లేషకులు ప్రజలు బహిరంగంగానే మాట్లాడుకున్నారు. అట్లాంటి తరుణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఈటల కే వస్తుందని భావించినప్పటికి ఢిల్లీ పెద్దలు రాంచందర్ రావు కి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. దీంతో ఈటల కు అధ్యక్ష పదవి రాకుండా ఆ కీలక నేతనే అపాడు అనే ఆరోపణలు బాగానే వినిపించాయి. రాష్ట్రం నలుమూలల తెలిసిన ఈటల కు పదవి రాకపోవడం తో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం కష్టమే అని ప్రజల్లో బలంగా ముద్ర పడింది. 2023 లో బలపడిన ఎమ్మెల్యే, ఎంపీ దోస్తాన్ ఇప్పటికీ అలానే కొనసాగుతూ వస్తుందని ఈటల



ను హుజురాబాద్ లో అడుగు కూడా పెట్టనివ్వొద్దు అని ఇద్దరు ఒప్పందం కుదుర్చుకున్నారు అని ప్రచారం జోరుగా సాగింది. ఈ మధ్య కాలంలో హుజురాబాద్ నియోజకవర్గ కార్యకర్తల పిలుపు మేరకు వచ్చి వెళ్తున్న ఈటల పై గులాబీపూలు మరోక కుట్రకు తెరలేపింది. సోషల్ మీడియా వేదికగా ఈటల పై గులాబీ సోషల్ మీడియా కొంతమంది నాయకుల ఫోటోలతో అసత్య ప్రచారం చేస్తున్నారు. వాట్సాప్ గ్రూప్ లలో వచ్చిన ఆ మెసేజ్ లను చూసి ఫోటోలో ఉన్న వారే షాక్ అవుతున్నారు. ఫ్లెక్సీ ల కోసం అని ఫోటోలు అడిగి ఇలా చేయడం ఏంటని కొంత మంది లిడర్లకు ఫోన్ చేసి వాపోతున్నారు అంట. సోషల్ మీడియాలో వచ్చిన మేసేజ్ లకు ఈటల రాజేందర్ అనుచరులు ఘాటు గానే స్పందించారు. ఈటల సతీమణి కొంగు పట్టి ఓటు అడగలేదు అని,ఓటు వేసి గెలిపించకపోతే ఇంట్లో వాళ్ళం అందరం శవాలం అవుతామని ఈటల ప్రచారం చేయలేదని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా కమలాపూర్ లోని ఈటల నివాసంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఈటల అనుచరులు మాట్లాడారు. సోషల్ మీడియా లో ఈటల రాజేందర్ పై చేస్తున్న దృష్ప్రచారన్ని బండి కళాధర్ ఖండించారు.వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించేలా విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. సోషల్ మీడియాలో ఈటల పై పోస్ట్ లు పెడుతున్న వారి పై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లీగల్ గా కోర్టు లో ఒక్కొక్కరిపై 2 కోట్లకు పరువు నష్టం దావా వేస్తామన్నారు. కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే గా గెలిచి హుజురాబాద్ నియోజకవర్గానికి ఒక్క రూపాయి తెచ్చింది లేదని తట్టెడు మట్టి తీసింది లేదని అలాంటి వ్యక్తి వారి అనుచరులతో ఇలా అసత్య ప్రచారాలు చేయడం సిగ్గు చేటు అన్నారు. ఈటల ను ఒడగొట్టి తప్పు చేశామని ఎంతో మంది ప్రజలు కన్నీళ్ళు పెట్టుకుంటున్నారని తెలిపారు. ఈటల హుజురాబాద్ కి మళ్ళీ వస్తె మా పని ఖతం ఐపోతుందోనని గులాబీపూలకు పిరికి పట్టుకుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని పోస్ట్ పెట్టాలని లేని పక్షంలో మా సత్తా ఎందో చూపెట్టాల్సి వస్తుందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాతపెడుతారని అన్నారు. సోషల్ మీడియాలో బీజేపీ ఎంపీ ఈటల పై ఇంత జరుగుతున్నా కూడా మండల,నియోజకవర్గ సీనియర్ బీజేపీ నాయకులు ఎవరు స్పందించడం లేదు ఎందుకనే ప్రజలలో అనేక ప్రశ్నలు మొదలయ్యాయి. మొత్తానికి హుజురాబాద్ కి ఈటల రాక తో గులాబీపూలో వనుకుపుట్టిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## క్రెడాయి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, అక్టోబర్ 12 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ నగరం లోని పబ్లిక్ గార్డెన్స్ నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో క్రెడాయి వరంగల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ మేయర్ గుండు సుధారాణి , కూడ చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి , జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్య





అతిథులుగా హాజరై ప్రారంభించారు.కార్యక్రమంలో సుమారు 500 మందికిపైగా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ప్రజాప్రతినిధులు క్రెడాయి వ్యవస్థాపకులకు అభినందనలు తెలిపారు. నిర్మాణ రంగంలో విశేష సేవలందిస్తున్న క్రెడాయి సంస్థ సామాజిక బాధ్యతను కూడా అలవరుచుకుంటూ రక్తదాన వంటి కార్యక్రమాలు చేపట్టడాన్ని ఎమ్మెల్యే నాయిని ప్రశంసించారు. రక్తదానం ఒక గొప్ప పుణ్యకార్యం అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు యువత పెద్ద ఎత్తున ముందుకు రావడం ఆనందకరమని తెలిపారు.క్రెడాయి సంస్థ నిర్మాణ



రంగంతో పాటు సామాజిక సేవలోనూ ముందుకు రావడం అభినందనీయం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు, క్రెడాయి వరంగల్ అధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాఖమూరి అమర్ క్రెడాయి చైర్మన్ – తిరుపతి రెడ్డి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ – శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలు కొండా రెడ్డి, నాగరాజు, వెంకట మల్లా రెడ్డి; కోశాధికారి – వరుణ్ అగర్వాల్, సభ్యులు – రిషిన్ రెడ్డి, మనోహర్, సి. సందీప్, బాబు రావు సభ్యులతో పాటు, నగర ప్రముఖులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధంగ ఉండాలి

### కష్టకాలంలో నాతో నడిచిన ప్రతి కార్యకర్తకు మీకు రుణపడి ఉంటా

### వనదేవతలకు మొక్కులు

### పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క





తాడ్వాయి అక్టోబర్ 12మేజర్ న్యూస్ సూర్య: కష్టకాలంలో నాతో నడిచిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తానని మంత్రి సీతక్క అన్నారు.ఆదివారం జిల్లా ఎస్పి శబరీష్, గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతొ కలిసిసమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి గిరిజన సాంప్రదాయ ప్రకారం పూజారులు డోలు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శేషా వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ బిజెపి పార్టీలో పని కట్టుకొని విమర్శలు చేస్తోందని దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలు, మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు వాదోడుగా నిలబడుతుంది అని సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శమని అన్నారు. మహిళా ప్రగతి అంటేనే సమాజ ప్రగతి అన్న మహనీయుడు అంబేద్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రతి మహిళా సంఘానికి వడ్డీలేని రుణాన్ని ఇచ్చి ప్రతి మహిళను కోటీశ్వరులను చేయడం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుంన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. నేను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజక వర్గం లో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత గిరిజన వాడల్లో సిసి రోడ్స్ ,డ్రైనేజీలు కల్వర్టు లు మంజూరు చెయ్యడం జరిగిందని అదే విధంగా ములుగు నూతన బస్ స్టాండ్,ఏటూరు నాగారం లో బస్ డిపో కు నిధులు 80 కోట్ల రూపాయలతో టూరిజం డెవలప్మెంట్ పంచాయితీ రాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని ఇలా అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అనినాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా ద్రుష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, ట్రస్టు బోర్డు చైర్మన్ లక్ష్మి పటేల్, ఆలయ ప్రధాన పూజారి అరుణ్ కుమార్, మాజీ సర్పంచ్ సునీల్ దొర, మండల ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షులు అనంతరెడ్డి,మాజీ పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ పాక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.





# స్వదేశీ వస్తువులు వాడుదాం దేశాభివృద్ధిలో భాగమవుదాం

### జనసేన పార్టీ జిల్లా నాయకులు ఆకుల శ్రీకాంత్

### స్వదేశీ వస్తువులపై టేకుమట్లలో అవగాహన కార్యక్రమం, ర్యాలీ

టేకుమట్ల అక్టోబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : స్వదేశీ వస్తువులను వాడుదాం మన దేశ ఆర్థిక అభివృద్ధిలో భాగస్వాములం అవుదామని జనసేన పార్టీ జిల్లా నాయకులు ఆకుల శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం టేకుమట్ల మండల కేంద్రంలో స్వదేశీ వస్తువుల వాడకంపై మండల ప్రజలకు అవగాహన కల్పిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులను కలిసి స్వదేశీ వస్తువులను వాడాలని వినియోగదారులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, స్వదేశీ వస్తువులు వాడకం వల్ల మన దేశ యువతకు ఉపాధి దొరకడంతో పాటు భారతదేశం ఉత్పత్తి రంగంలో అభివృద్ధి చెందడంతో పాటు దేశ ఆర్థిక అభివృద్ధి ప్రగతి పథంలో కొనసాగుతుందన్నారు. మన దేశంలో పనిచేయడానికి మానవ వనరులైన యువత ఎంతో మంది ఉన్నారని, ముడి సరుకులు, పరిశ్రమలు నెలకొల్పేందుకు అనువైన ప్రదేశాలు ఉన్నాయని మన దేశ వస్తువులను తయారు చేసి మనమే వాడితే నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడంతో పాటు అన్ని రంగాల ప్రజలకు లబ్ధి చేకూరుస్తుందన్నారు. రైతులకి తోడుగా ఉంటూ చిన్న తరహా పరిశ్రమలు రక్షించుకోవచ్చు అని అన్నారు. అలానే స్వదేశీ వస్తువులు వాడటం వలన అమెరికా వంటి దేశాలు విధించే సుంకాల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు అని వివరించారు . స్వదేశీ వస్తువులు కొనుగోలు చేయడం అసలైన దేశ సేవ అని అది మన దేశం పట్ల మన సమాజం పట్ల మనకున్న బాధ్యత అని, స్వదేశీ వస్తువులు వాడటం పట్ల మనమందరం చాలా గర్వంగా ఉండాలని తెలియజేశారు, ప్రతి దుకాణంలో స్వదేశీ బోర్డులు ఏర్పాటు చేసి విక్రయించాలని వ్యాపారులకు తెలియజేశారు. మన ఉత్పత్తి మన ఉపాధి మన అభివృద్ధి అనేది జనసేన పార్టీ నినాదమని



ఇది ప్రజలందరూ పాటించి స్వదేశి వస్తువులు ఉపయోగించాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలానే రాబోయే స్థానిక ఎన్నికలలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని దీనికి జన సైనికులు అందరూ సిద్ధంగా ఉండాలని చెప్పి తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శిగా రామ్ అల్లూరి ని నియమించే అతడికి పార్టీ తరపు న శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసు గౌడ్, కుర్రె మహేష్, నిమ్మల ప్రవీణ్, మల్లికార్జున చారి, బొల్లు మహిపాల్ రెడ్డి, ఎండి సలీం, సాదిక్ , మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో మంత్రుల పర్యటన

**- మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల గద్దెల పనులను పరిశీలించనున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క**

**- దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరు పై సందిగ్ధం**

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 12 (మేజర్ న్యూస్) : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు ప్రఖ్యాతలు ఉన్న మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనానికి, గద్దెల పునరుద్ధరణ పనుల పరిశీలనకు సోమవారం మంత్రులు రానున్నారు. రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార సంక్షేమ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి ధనసరి సీతక్క సోమవారం ఉదయం మేడారం చేరుకుంటారు. ఉదయం 10:45 తల్లుల దర్శనం చేసుకుని అనంతరం తల్లుల గద్దెల పునరుద్ధరణ పనులను పర్యవేక్షించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. కాగా ఈ సమావేశానికి రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యే విషయంపై సందిగ్ధం నెలకొంది. గత రెండు రోజులుగా పొంగులేటి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖల మధ్య సోషల్ మీడియాలో మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల గద్దెల పునరుద్ధరణ పనులు దేవదాయ శాఖ ఆధ్వర్యంలోని కొనసాగుతుండగా తమ శాఖకు సంబంధించిన పనులలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రమేయం పై కొండా సురేఖ వర్గీయులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో కొండా సురేఖ సమావేశానికి హాజరవుతారా లేదా అనే సందేహం నెలకొని ఉంది. కాగా ఇటీవల మేడారం పర్యటనలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేందుకు పూర్తి బాయితలను శ్రీనివాస్ రెడ్డికే అప్పచెప్తున్నట్టు బహిరంగ సభలో స్పష్టం చేశారు అంతేకాక ప్రతినెల మంత్రి పొంగిలేని శ్రీనివాస్ రెడ్డి స్వయంగా పనులను పర్యవేక్షించి నివేదిక అందజేయాలని సూచించారు. ముఖ్యమంత్రి స్వయంగా చెప్పినప్పటికీ మంత్రి కొండా సురేఖ వర్గీయులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్టు సోషల్ మీడియాలో కథనాలు రావడంతో సోమవారం నాటి సమావేశంలో మంత్రి కొండా సురేఖ పాల్గొంటుందా లేదా అనే సందిగ్ధం అందరిలో నెలకొంది.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**- పోలియో చుక్కలతో ఆరోగ్యవంతమైన భవిష్యత్**


**- పరకాల తొమ్మిదవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి**



పరకాల, అక్టోబర్ 12 : నిండు జీవితానికి రెండు చుక్కలు అని పరకాల తొమ్మిదో వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి అన్నారు. పోలియో నిర్మూలన దిశగా ఆదివారం పరకాల పట్టణంలో 'నిండు జీవితానికి రెండు చుక్కలు' అనే నినాదంతో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో స్థానిక వైద్య మరియు ఆరోగ్య శాఖ సంయుక్తంగా చేపట్టింది. ఈ సందర్భంగా, పరకాల 9వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి ముఖ్య అతిథిగా హాజరై, అక్కడికి వచ్చిన తల్లిదండ్రులకు పోలియో చుక్కల ప్రాముఖ్యతను వివరించారు. "పుట్టిన మొదటి రోజునుండి ఐదేళ్ళ వయస్సు వరకు ఉన్న ప్రతి ఒక్కరి కి పోలియో చుక్కలు తప్పక వేయించాలన్నారు. ఇది మన సమాజాన్ని పోలియో రహితంగా మార్చే మార్గం" అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి స్థానిక వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పిల్లలతో వచ్చిన తల్లిదండ్రులు ఎంతో చురుకుగా తమ పిల్లలకు చుక్కలు వేయించడంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది.



# ఆర్టీసీ ఎండిని కలిసిన పరకాల డిపో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు



పరకాల, అక్టోబర్ 12, ఆర్టీసీ ఎండీని ఆదివారం పరకాల డిపో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎండి హనుమకొండ ఆర్.ఎం ఆఫీస్ కు వచ్చిన సందర్భంగా పరకాల డిపో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ డిపో ప్రెసిడెంట్ ఎల్. గోవర్ధన్ నాయక్, డిపో సెక్రటరీ ఈ ఆర్. ప్రసాద్ ,టీజీఎస్ ఆర్టీసీ ఎండి వై. నాగిరెడ్డి ఐపీఎస్ కి పూల మొక్కను బహుకరించి, శాలువతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ప్రెసిడెంట్ దేవేందర్ , రీజినల్ సెక్రటరీ కే నాగయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ ఎస్ కుమార్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలపై మెమోరండం అందజేశారు. కార్యక్రమంలో జోనల్ నాయకులు, ఇతర నాయకులు పాల్గొన్నారు..

## పంట పొలాల్లో దర్శనమిచ్చిన మొసలి






నర్సంపేట అక్టోబర్ 12 మేజర్ న్యూస్ ( సూర్య ) : వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని కానాపురం మండలం పాకాల సరస్సులో మొసల్లు కొన్ని సంవత్సరాల నుండి జీవిస్తున్నాయి. అయితే ఈ మొసల్లు సరస్సు వొడ్డు భాగంలో అప్పుడో ఇప్పుడు,ఎప్పుడో ఒకసారి కనిపిస్తూ ఉండేది కానీ ఈ మధ్యకాలంలో పాకాల సరస్సులోని మొసల్లు కాలువల ద్వారా చెరువులో నుంచి ప్రయాణించి చిన్నచిన్న కాలువల్లో చెరువుల్లో కుంటల్లో పంట పొలాలలో ఎక్కువగా దర్శనం ఇస్తున్నాయి. తాజాగా కానాపురం మండలం కొత్తూరు గ్రామనికీ చెందిన గద్దె కుమారస్వామి పొలంలో ముసలి ప్రత్యక్షమైంది. ఈ ముసలిని చూసిన రైతు తోటి రైతులకు సమాచారం ఇవ్వడంతో తోట రైతులు గ్రామ ప్రజలు కలిసి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నాగరాజుకు సమాచారం అందించారు. హుటాహుటిన గ్రామానికి చేరుకున్న ఫారెస్ట్ ఆఫీసర్లు ఆ ముసలిని పట్టుకొని పాకాల సరస్సులో వదిలేశారు.గ్రామ ప్రజలు ఎలాంటి భయాందోళన చెందకూడదని పొలాల కాడికి కుంటలు కాలువల కాడికి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని మీకు ఇలా ఏదైనా అనిపిస్తే వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని బీట్ ఆఫీసర్ ప్రజలకు సూచించారు.

## రెండు రోజులు నీటి సరఫరా బంద్

**- ధర్మసాగర్ వద్ద 60 ఏం ఎల్ డి మోటార్ లలో సాంకేతిక సమస్యలు**

**- అండర్ రైల్వే గేట్ ప్రాంతం, విలీన గ్రామాల్లో నీటి సరఫరా లో అంతరాయం**



వరంగల్ టౌన్, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ సూర్య, ధర్మసాగర్ వద్ద మిషన్ భగీరథ కు చెందిన 60 ఏం ఎల్ డి మోటార్ లలో సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల రెండు రోజులు (సోమ మంగళ వారాలు)నీటి సరఫరా ను నిలిపివేస్తున్నట్లు బల్దియా ఎస్ ఈ సత్యనారాయణ నేడోక ప్రకటన లో తెలిపారు. గ్రేటర్ వరంగల్ పరిధి లోని విలీన గ్రామాలతో పాటు అండర్ రైల్వే గేట్ ప్రాంతం లో రెండు రోజులు నీటి సరఫరా జరగదని ఈ ప్రాంత వాసులు గమనించి బల్దియా కు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలి

## - ఏ ఐ సి టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి



వర్ధన్నపేట అక్టోబర్ 12 మేజర్ న్యూస్ న్యూస్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ బస్సుల మూలంగా ఆటో కార్మికుల జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు పోషించుకోలేక దుర్భరమైన జీవితాలు గడిస్తున్నారాని ఏ ఐ సి టి యు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి, జిల్లా అధ్యక్షులు సుంచు జగదీశ్వర్ అన్నారు. తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఏఐసి టీయూ ఆధ్వర్యంలో వర్ధన్నపేట బస్టాండ్ వద్ద బుక్యా యాకూబ్ అధ్యక్షతన ఆదివారం ఆటో , ట్రాలీ డ్రైవర్స్ సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ ఐ సి టి యు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి జిల్లా అధ్యక్షులు సుంచు జగదీశ్వర్ ముఖ్య అతిథులు హాజరై మాట్లాడుతూ ఆటో కార్మికులకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులన్నిటిని కాలరాసే విధంగా పెట్టుబడుదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను నూతన బానిసత్వం లోకి నెట్టే విధంగా ముమ్మర ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల బాధలను అర్థం చేసుకొని వారికి సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్ సౌకర్యములు ప్రమాద బీమా సౌకర్యములు కల్పించాలని ఆటోలను ఉచితంగా ఆటో లేని కార్మికునికి అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును వర్తింపజేయాలని మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు రూ.4500 రూపాయలు పెన్షన్ సౌకర్యాలని ప్రమాద బీమా సౌకర్యం రూ.10 లక్షల రూపాయలు కల్పించాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కూడా రవాణా కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో ట్రాలీ డ్రైవర్ వరంగల్ జిల్లా కార్యదర్శి తాటికాయల రత్నం, కన్న0 కుమార్ .ఎస్ .మా0గ్య రమేష్ . సిహెచ్. శంకర్ కే. శ్రీనివాస్ ఎం.సంపత్ జన్ను స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం



మల్హార్,అక్టోబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూరు గ్రామ పరిధిలోని పీవీనగర్ లో శరత్ మ్యాక్సి విజన్ కంటి ఆసుపత్రి వారు, కొయ్యూర్ యూత్ ఆధ్వర్యంలో పీవీ నగర్ లోని గ్రామస్తులకు ఆదివారం ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపు ద్వారా ఉచిత కంటి పొరల ఆపరేషన్ చేయించుకునే వారిని గుర్తించి పొరలను తొలగించుకోవాలని సూచించారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి కంటి పరిక్షలు చేసి అద్దాలను వాడాలని తెలిపారు. కంటి చూపు పూర్తిగా మందగించిన వారికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జంగ బాపు, కండెల స్వామి, జంగ నారాయణ, వార్డు సభ్యురాలు ముంజం శిరీష, బొడ్డు మహేందర్, బొడ్డు రమేష్, కొయ్యూర్ గ్రామ యువత శశి, సర్జన్, రాధాకృష్ణ, వార్డు మెంబర్ రామ్, దేవేందర్, శ్యామ్, లక్ష్మణ్, శివ, జయంత్, కిక్ పాల్గొన్నారు.

# న్యాయం చేయాలంటూ రాస్తారోకో





స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 12,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం పామునూరు గ్రామానికి చెందిన కోట వాసు(42) శనివారం ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందడం జరిగింది. ఈ ఘటన జరిగి 24 గంటలు కావస్తున్నా విద్యుత్ అధికారులు ఏమాత్రం స్పందించక పోవడంతో విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ మృతుని బంధువులు,గ్రామస్తులు ఆదివారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని సబ్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. అయినప్పటికీ విద్యుత్ అధికారులలో ఎటువంటి స్పందన లేకపోవడంతో ఆగ్రయించిన వారు జాతీయ రహదారిపై భైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయి గంట సేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఈ మేరకు ఏసీపీ భీమాశర్మ,సీఐ వేణు విద్యుత్ అధికారులతో మాట్లాడగా వారు స్పందించి మృతుని బంధువులను ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో బంధువులు ,గ్రామస్తులు ధర్నాను విరమించారు.

# పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా గటిక విజయ్ కుమార్




నెక్కొండ అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం నూతన అధ్యక్షునిగా వరంగల్ జిల్లా నెక్కొండ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గటిక విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెరిక సంఘం సర్వసభ్య సమావేశం కోకాపేటలోని పెరిక కుల ఆత్మగౌరవ భవనంలో ఆదివారం ఘనంగా జరిగింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు డాక్టర్ విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. విజయ్ కుమార్ గతంలో తెలంగాణ సీఎం పీఆర్వోగా పనిచేయడంతోపాటు, వివిధ ఛానళ్లు, న్యూస్ పేపర్లలో జర్నలిస్టుగా పనిచేశారు. ప్రస్తుతం ఐ న్యూస్ ఛానల్ డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. పెరిక కుల ఆత్మగౌరవ భవన కమిటీ చైర్మన్ గా సుందరి భాస్కర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ ముదినేని వీరయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీరాం భద్రయ్య, బండి పుల్లయ్య, సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు మద్దా లింగయ్య, దాసరి మల్లేశం, శ్రీరామ్

# హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి పోటీపడుతున్న జక్కుల రవీందర్ యాదవ్



కాజీపేట అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ నగరానికి వచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి దరఖాస్తు ఫారాన్ని నవజ్యోతి పట్నాయక్ కు అందజేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ 1995-2000 మధ్య లో కాజీపేట మూడో డివిజన్ జనరల్ సెక్రెటరీగా కాంగ్రెస్ పార్టీకి సేవలు చేశాను, 2000-2006 మధ్య వరంగల్ సిటీ యువజన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా ఉన్నాను. అనంతరం 2010 వరకు 34 డివిజన్ కార్పొరేటర్ షెడ్యూల్ క్యాస్ట్ మహిళ సోదరి తండమల్ల రేవతి గెలుపు కోసం పనిచేశాను. ఆ నుండి 2016 వరకు కాజీపేట 34వ డి విజన్ అధ్యక్షులుగా కొనసాగాను, అనంతరం వరంగల్ బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, 2001లో 52వ డివిజన్ నుండి మహిళా కోటాలో నా సతీమణి అయిన జక్కుల రమాను కార్పొరేటర్ గా గెలిపించుకున్నాను. ప్రస్తుతం వరంగల్ మహా నగర పాలక సంస్థ 62వ డివిజన్ కార్పొరేటర్ గా కొనసాగుతున్నాను కాబట్టి కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నా కూడా పార్టీని వీడకుండా, గ్రూపు రాజకీయాలకు తలవంచకుండా, ఒంటరిగా నిలబడి కాజీపేటలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకున్నందున జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకుంటున్నారని తెలియజేశారు.

# అంగన్వాడీ టీచర్ ఆత్మ హత్య



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12,మేజర్ న్యూస్ (సూర్య): అంగన్వాడీ టీచర్ ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో ఆదివారం రాత్రి జరిగింది. టౌన్ సీఐ మహేందర్ రెడ్డి వివరాలు ప్రకారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని బెస్త బజార్ లోని కృష్ణ కాలనీ కు చెందిన అంగన్‌వాడీ టీచర్ బానోత్ మాధవి ( 42 ) తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడింది. మృతదేహాన్ని మహబూబాబాద్ మార్చురీకి తరలించారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# నేడు ప్రజావాణి కార్యక్రమం



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ : హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

# బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా కందికొండ ప్రదీప్



గీసుగొండ అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య)భారతీయ జనతా పార్టీ గీసుగొండ మండల ప్రధాన కార్యదర్శిగా కందికొండ ప్రదీప్ ను నియమిస్తున్నట్లు మండల అధ్యక్షులు కొంగర రవికుమార్ ప్రకటి ంచా రు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లా డుతూ పార్టీ కార్యకలాపాలను గ్రామ స్థాయి లో బలోపేతం చేయడం, యువతను బీజేపీ సిద్ధాంతాల వైపు ఆకర్షించడం,కేంద్ర ప్రభు త్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించగల నైపుణ్యం కందికొండ ప్రదీప్ ఉందని తెలిపారు.ఆయన కృషి, నిబద్ధత,సేవా తపన,నాయకత్వ లక్షణాలు పార్టీకి అమూల్యమైన ఆస్తిగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు.పార్టీ పట్ల అంకితభావంతో,నిరంతరం కష్టపడి పనిచేస్తున్న నాయకులను ప్రోత్సహించడం ద్వారా గీసుగొండ మండల బీజేపీ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని అన్నారు. కాగా తన నియమానికి సహకరించిన నాయకత్వానికి ప్రదీప్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి పాత్రికేయునికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## - టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎ.కొమురయ్య



ములుగు, అక్టోబర్ 12:(మేజర్ న్యూస్ న్యూస్ ) జిల్లాలో పనిచేస్తున్న ప్రతి పాత్రికేయునికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎనగందుల కొమురయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో జర్నలిస్టులకు అదిగో ఇండ్లు ఇదిగో ప్లాట్లు అన్నట్లుగా వ్యవహరించింది. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా జర్నలిస్టులను రేవంత్ రెడ్డి సర్కారు విస్మరించిందని ఆయన ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడు ప్రతిపక్షంలో ఉండి, 2023 అసెంబ్లీ ఎన్నికల హామీలలో భాగంగా జర్నలిస్టుల కోసం ఇది చేస్తాం అది చేస్తాం మీ బాధలు మాకు తెలుసు, జర్నలిస్టులకు అండగా ఉంటామని తాము అధికారంలోకి రాగానే మిమ్మల్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చి జర్నలిస్టులను ఆదమరిచిందని ఆయన విమర్శించారు. జర్నలిస్టులకు ఇప్పటివరకు ఏ విధమైన సంక్షేమ ఫలాలు అందించలేదని, సొంతింటి కల నెరవేరకముందే ఎంతోమంది పాత్రికేయులు అమరులయ్యారు. ఏలాంటి జీవన భృతి లేకుండా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధి లాగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆవేదన వ్యక్తం చేశారు.రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా.. అన్నట్లుగా ములుగు జిల్లాలో గత పాలనాధికారి కలెక్టరేట్ సిబ్బందికి, వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులుగా పని చేస్తున్న సిబ్బందికి ఏ ఆంక్షలు లేకుండా ప్రభుత్వ భూములను అధికారులు, ప్రజాప్రతినిధులు ఇండ్ల ప్లాట్లను అప్పనంగా అప్పచెప్పారు. జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల విషయానికి వచ్చేసరికి ఎక్కడ లేని ఆంక్షలు విధించి, జర్నలిస్టులకు ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వడానికి అడ్డుకట్ట వేస్తున్నారు ఇదెక్కడి అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వాలకు, ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు జర్నలిస్టులపై ఇంత కఠినత్వం ఎందుకు అని ప్రశ్నించారు. వర్కింగ్ జర్నలిస్టులందరికి ఏ ఆంక్షలు లేకుండా, చిన్న, పెద్ద పత్రికలని తేడా లేకుండా వివిధ యూనియన్లకు అతీతంగా ఇల్లు,ఇళ్ల స్థలాలుకేటాయించాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కోరారు.

# దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన కాజీపేట రైల్వే జేఏసీ



కాజీపేట అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారని తెలుసుకుని. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రైల్వే జాయింట్ యాక్షన్ కమిటీ దొంతి మాధవ రెడ్డి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి కలిపి, స్వర్గీయ దొంతి కాంతమ్మ చిత్రపటానికి జేఏసీ తరఫున గజమాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ రావు, చైర్మన్ కొండ్ర నర్సింగరావు, వైస్ చైర్మన్లు అనుమాన శ్రీనివాస్, పి రమేష్, ఎస్ లక్ష్మీనారాయణ, జి భాస్కర్, అంబేద్కర్ రిస్ట్ జిట్టా రాజలింగం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గ్రామ భూ నిర్వాసితులు మెరుగు రాజయ్య, ఐలసాగరం వీరయ్య, మామిళ్ల బిక్షపతి, ఐలసాగరం ప్రదీప్ కుమార్, కాగిత కుమార్, గాయం నరేందర్, భైరవ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘాల కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులను చేపట్టాలి

## - గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్





భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 12 మేజర్ న్యూస్ సూర్య: బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లను ఒప్పించి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గౌడ కులస్తులకు,1ఎకరం భూమి మరియు గౌడ కులస్తుల సంక్షేమార్థం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం కోసం కోటి రూపాయల నిధులను కేటాయించడం జరిగిందని ఆ పనులను వెంటనే చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2023లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఒత్తిడి మేరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో 25 కుల సంఘాలకు 25 ఎకరాల భూమిని కేటాయించి, కుల సంఘాల కమ్యూనిటీ హాల్ భవనాలను మంజూరు చేసి, 25 కుల సంఘాల కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాలకు నిధులను కేటాయించగా..నాటి కలెక్టర్ భవేష్ మిశ్రా, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిలు వాటికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కుల సంఘాలకు అందజేశారన్నారు. కానీ ప్రభుత్వం మారిన వెంటనే కుల సంఘాల కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాలకు జరగాల్సిన పనులు జరగడం లేదన్నారు. నాటి కలెక్టర్ భవేష్ మిశ్రా ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఆధారంగా ప్రస్తుత జిల్లా కలెక్టర్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులు మొదలు పెట్టాలని ఆయన కోరారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన నాయకులు



రాయపర్తి అక్టోబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పన్యా నాయక్ తండాకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షుడు నునవత్ కిషన్ నాయక్ గారి కుమారుడు గణేష్ ప్రమాదవశాత్తు మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఆదివారం గణేష్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్ని గణేష్,చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు గణేష్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి మండల ముఖ్య నాయకులు:- పెండ్లి మహేందర్ రెడ్డి,మాచర్ల ప్రభాకర్,భూక్య సమ్మయ్య,రెంటాల గోవర్ధన్ రెడ్డి,జినుగు రత్నాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి,ఉళ్లే%శీ%గుల యాదగిరి,ఉళ్లే%శీ%గుల నర్సయ్య,మూనవత్ రవి నాయక్,ఐరెడ్డి ఎల్లారెడ్డి,ఎనాగందుల మురళి,చిర్ర మల్లయ్య,కాంచనపల్లి వనజారాణి,చెవ్వ కాశీనాథం,గుగులోతు యాకుబ్, పాల్వంచ కోటేశ్వర్,భూక్య గోపాల్,భూక్య రమేష్,ఆంగోతు రాజేందర్, ఆంగోత్ చెక్రు నాయక్,నగేష్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి రేసులో ముగ్గురు







చిట్యాల, అక్టోబర్ 12 మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష పదవి రేసులో చిట్యాల మండలానికి చెందిన ముగ్గురు నాయకులు పోటీ పడుతున్నారు. మండలంలోని చింతకుంట రామయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీ కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, దళిత రత్న సభ్యుడు, టీపీసీసీ కార్యదర్శి దెబ్బేట రమేష్ లు పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి రేసులో పిసిసికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలలో జిల్లా అధ్యక్ష పదవికి భారీగానే అభ్యర్థులు పోటీ పడుతున్నారు. జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్ష లకు, అభిప్రాయాలకు న్యాయం చేయాలని, పార్టీ బలో పేతానికి నిస్వార్థంగా కృషి చేయాలన్న ఉద్దేశంతో జిల్లా అధ్యక్ష పదవికి పోటీలో ఉన్నట్లు మధు వంశీకృష్ణ, రమేష్, దొడ్డి కిష్టయ్య లు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో వారు వేరువేరుగా మాట్లాడుతూ పార్టీని గ్రామ స్థాయిలో నుండి జిల్లా స్థాయివరకు మరింత బలోపేతం చేసి, యువత, మహిళలు, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాలను పార్టీలో చేర్చడం ద్వారా మళ్ళీ కాంగ్రెస్ ప్రభావాన్ని నెలకొల్పేందుకు ప్రణాళికా బద్ధంగా పని చేయాలనే సంకల్పంతో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. జిల్లా కార్యకర్తలు, నాయకులు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, మహిళ నాయకులు, పెద్దల ఆశీర్వాదం ఇవ్వాలని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే అభ్యర్థిత్వాన్ని ప్రజా స్వామ్య పరంగా పరిశీలించి, మద్దతును ఇవ్వాలని మొకిరాల మధువంశీ కృష్ణ, దబ్బెట రమేష్, దొడ్డి కిష్టయ్య లు కోరారు.

# అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు

- నూతన మండలం ఏర్పడి సంవత్సరాలు గడుస్తుంది
- కనీస సౌకర్యాలకు నోచుకోని వైనం
- ఇబ్బందులు పడుతున్న సిబ్బంది,మండల ప్రజలు









దంతాలపల్లి,అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం ఏర్పడి 9 సంవత్సరాలు గడుస్తున్న నేటికి అభివృద్ధికి నోచుకొక సమస్యలతో వలయంలో కొట్టు మిట్టా డుతున్నాయి.మండలంలోని తహశీల్దార్, పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ, ఐకెపి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,గ్రామ పంచాయతీ తదితర కార్యాలయాలు అద్దె భవనాల్లో కార్యకలాపాలు కొన సాగుతున్నాయి.పనుల నిమిత్తం వస్తున్న ప్రజలు మౌళికవసతుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. త్రాగునీరు, మూత్రశాలలు, విశ్రాంతి గదులు లేక ఇరుకు గదుల్లో కార్యకలాపాలను నిర్వహిస్తున్న క్రమంలో సిబ్బంది, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. నూతన మండలం ఏర్పడి ఏండ్లు గడుస్తున్న అభివృద్ధికి నోచుకోలేదని,సంబంధిత ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## పోతరాజు దానయ్య పార్థివదేహానికి నివాళులు

- బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత
- బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్





దేవరుప్పుల అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన పోతరాజు దానయ్య (58) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగు సోమనరసయ్య చింత యాదగిరి భాషిపాక అబ్బయ్య జోగు ఐలుమల్లు చింత ఇస్తారి చింత సోమనరసయ్య ఉప్పుల సోమయ్య జోగు రామచంద్రు పాత్రికేయులు భాషిపాక ఎల్లేష్ ఉప్పుల పరుశురాములు జోగు సుధాకర్ జోగు నవీన్ ఉప్పుల మహేష్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## దానయ్య భౌతికదేహానికి నివాళులు

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్





దేవరుప్పుల అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన పోతరాజు దానయ్య (58) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లొడంగి వెంకటేశ్వర్లు నాయకులు తోటకూరి కృష్ణయ్య జోగు సోమనరసయ్య చింత యాదగిరి భాషిపాక అబ్బయ్య ఆలకుంట్ల వెంకన్న జోగు ఐలుమల్లు చింత ఇస్తారి చింత సోమనరసయ్య చింత యాకయ్య ఉప్పుల సోమయ్య జోగు రామచంద్రు జోగు రవి పాత్రికేయులు భాషిపాక ఎల్లేష్ ఉప్పుల పరుశురాములు ఉప్పుల సంజీవ్ జోగు సుధాకర్ జోగు మధు జోగు నవీన్ ఉప్పుల మహేష్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ఆర్ఎస్ వల్ల అన్ని ఆటంకాలే

- అంగన్వాడి టీచర్ అంజుమ్ ఆవేదన



బచ్చన్నపేట అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య ) : అంగన్వాడీ టీచర్లను అర్థం చేసుకునే వారు ఎవరు అంటూ బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామ అంగన్వాడి టీచర్ అంజుమ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ ఆర్ ఎస్వల్ల అన్ని ఆటంకాలే, బ్రతుకుతెరువు కోసం పక్క గ్రామాల్లో నివసిస్తున్న లబ్ధి దారులు.అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారం మాత్రం సొంత గ్రామంలోనే కావాలని గొడ వలు.అలా ఇవ్వడానికి కుదరదు అని అంగన్వాడీ కార్యకర్తలు చెప్పడం వల్ల. లబ్ధిదారులు వాళ్ళకున్న హొదాల పేర్లు చెబుతూ అంగన్వాడీ టీచర్లను సస్పెండ్ చేపిస్తామంటూ బెదిరింపులు.లబ్ధిదారులకు అర్థమ య్యేటట్టు చెప్పుదామని అంగన్వాడీ టీచర్లు అనడంతో లేదు లేదు మాతోనే మాట్లాడాలి మేము చెప్పిందే మీరు వినాలి అంటూ వారి కుటుంబ సభ్యులు అంగన్వాడి సెంటర్ల పైన గొడవలకు వస్తున్నారు.లబ్ధిదారులు అంగన్వాడీ టీచర్లను అధికారులను విమర్శించకుండా మా సమస్యను ఒకసారి ఆలోచించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని రద్దు చేపించుకోండ ఇటు లబ్ధిదారుల మాటలు పనులు త్వరగా పూర్తి చేయాలంటూ అధికారుల ఇబ్బందులు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న అనేక అప్స్ విధానాలు, ఒత్తిళ్లను తట్టుకోలేక ఆందోళనలకు గురి అవుతూ అనా రోగ్యాల పాలవుతున్న అంగన్వాడీ టీచర్లకు రక్షణ కల్పించేవారు ఎవరు. ఇప్పటికే చాలా అంగన్వాడీ సెంటర్స్ లలో వేకెంట్స్ ఉన్నాయి. అయినా కూడా టీచర్స్ వాళ్ళ ఫ్యామిలీల సహాయం తీసుకుని అంగన్వాడి సెంటర్లను నడిపిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలను అమలుపరు స్తున్నారు.ఎఫ్ ఆర్ ఎస్ లేకుండా పౌష్టికాహారం ఇవ్వడానికి కుదరదు అని అంగన్వాడీ టీచర్లు చెప్పడం వల్ల లబ్ధిదారులు టీచర్ల పైకి ఉరుములు మెరుపులు కురిపిస్తూ, భయాందోళనలకు గురి చేస్తూ బెదిరిస్తున్నారు. అని ఆవేదన వ్యక్తం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కుడా చైర్మన్ ఇనగాల





ఆత్మకూరు అక్టోబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం వివాహాది శుభకార్యాలలో పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి - ఆత్మకూరు గ్రామానికి చెందిన (కీ.శే. వైనాల జంపయ్య) - స్వరూప కుమారుని వివాహానికి గుడేప్పాడు జంక్షన్ లోని పద్మావతి గార్డెన్స్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దుర్గంపేట గ్రామానికి చెందిన పుచ్చకాయల రాజి రెడ్డి - నిర్మల కూతురు వివాహానికి ఆత్మకూరు లోని జి.ఎస్.ఆర్ గార్డెన్స్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఫ్యానుకు ఉరేసుకుని వ్యక్తి దుర్మరణం



పెద్దవంగర అక్టోబర్ 12 (సూర్య న్యూస్) : ఉరివేసుకొని వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం పొర్ల సతీష్( 29)కు ఇద్దరు కూతుర్లు భార్య ఉన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం. కూలీ పనులు చేసుకుంటే గానీ జీవనం గడవదు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మద్యానికి బానిసై శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని మరణించాడని, వారి మరణం పై ఎటువంటి అనుమానం లేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. స్థానిక పోలీస్ సిబ్బంది శవపంచనామ నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# స్నేహితుడి కుటుంబానికి చేయూత

- ఆర్థిక సాయంగా రూ.25 వేలు అందజేత
- స్నేహితుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా



మరిపెడ, అక్టోబర్12, మేజర్ న్యూస్(సూర్య): అకస్మాత్తుగా మృతి చెందిన తమ చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి మరిపెడ జిల్లా పరిషత్ హై స్కూల్ 1987-88 ఎస్ఎస్సి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు అండగా నిలిచారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రానికి చెందిన ఉల్లెంగుల యాదగిరి హైదరాబాద్‌లో కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఇటీవల అనారోగ్యానికి గురై ఆయన తుదిశ్వాస విడిచాడు.యాదగిరి మరణవార్త తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు తలో చేయి వేసి మొత్తం రూ.25వేల ఆర్థిక సాయాన్ని సమకూర్చి,ఆయన దశదిన కర్మల సందర్భంగా కుటుంబ సభ్యులకు అంద జేశారు.స్నేహితుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా 1987-88 ఎస్ఎస్సి బ్యాచ్‌కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు కే.మధు, డాక్టర్ రమేష్ భద్రాచలం,మహబూబాబాద్ జిల్లా మాజీ సర్పంచ్ నెహ్రూ నాయక్,మరిపెడ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ పాషా,షేక్ రహీం ఖమ్మం, బీచ్ రాజ్ పల్లి మాజీ సర్పంచ్,నాతి కృష్ణ,తొట్టి వెంకన్న,నవాబ్ జాని,భాషిత్ ఖాన్, రెడ్యా,డీలర్ శ్రీను,డీలర్ ఉప్పలయ్య,అరుణ,బాల్నే ధర్మారం డాక్టర్ వెంకన్న,కోటేశ్వరరావు, బానోతి యాదగిరి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్యాపేట, తదితరులు చిన్ననాటి స్నేహితులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక









గూడూరు అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం రోజున ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా ముయ్యబోయిన వెంకన్న, ప్రధాన కార్యదర్శి గాముక్తవరం సత్యనారాయణ , కోశాధికారి గాబత్తుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మండల వెంకటేశ్వర్లు, ఊకె లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి నూనావత్ వీరన్న, క్రీడా కార్యదర్శిపెనుక ప్రభాకర్, ప్రచార కార్యదర్శి వాంకుడోత్ గోపీనాథ్ , గౌరవ అధ్యక్షులు: 1. ఎండి కాసిం 2. వాంకుడోత్ కొమ్మాలు గౌరవ సలహాదారులు కన్న వెంకటేశ్వర్లు, సంగెపు స్వామి, బీరం వెంకట్ రెడ్డి, అయిలబోయిన వీరయ్య, బుర్రి కొమురయ్య, బట్టు సారయ్య, ముంజాల పూర్ణచందర్, పేరాల రాము, కార్యవర్గ సభ్యులు: గజ్జి మల్లయ్య, వడ్డూరి రాజలింగాచారి, సయ్యద్ కరీం, సిహెచ్ దేవేందర్రావు, బెజ్జం రమేష్, మడిపెద్ది భాస్కర్ పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం కోసం కృషి చేద్దాం

- డిప్యూటీ డిఎంహెచ్వో విజయ్ కుమార్



భీమదేవరపల్లి, అక్టోబర్ 12(మేజర్ న్యూస్ సూర్య): పోలియో రహిత సమాజం కోసం అందరం కృషి చేద్దామని హనుమకొండ జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం ఉప జాతీయ రోగనిరోధక దినోత్సవం సందర్భంగా భీమదేవరపల్లి మండలంలోని వంగర, ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటుచేసిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 23 పోలియో బూత్ లను ఏర్పాటుచేసి 2208 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 21 పోలియో బూత్ లను ఏర్పాటుచేసి 1810 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ.. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు అంగవైకల్యం సంభవించకుండా ప్రభుత్వం ప్రతి ఏటా రెండు విడతలు పోలియో చుక్కలు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. రెహమాన్, డా. ప్రదీప్ రెడ్డి, డా. రూబీన, డా. నివేదిత, వైద్య సిబ్బంది మోహన్, వాణి, మల్లీశ్వరి, జ్యోతి, రాజయ్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా అన్నదానం



జనగామ జిల్లా.సూర్య ప్రతినిధి అక్టోబర్ 12మేజర్ న్యూస్): జనగామ పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పానుగంటి ప్రవీణ్ కుమార్ గారి జ్ఞాపకార్థం ఆయన జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి పానుగంటి సువార్త ఆదివారం రాజరాజేశ్వరి వృద్ధాశ్రమం మరియు రెడ్డి సంక్షేమ సంఘం లో ఉన్నటువంటి అనాధ వృద్ధులకు బాలబాలికలకు దాదాపు 60 మందికి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



బచ్చన్నపేట అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు బత్తుల వెంకన్న ,నారోజు రామచంద్రం లు పిలుపు నిచ్చారు. ఆదివారం రోజున సీఐటీయూ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయూ)తెలంగాణ రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 24. 25వ. తేదీలలో మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో జరుగుతున్నాయని కావున ఈ మహాసభలకు జిల్లాలో ఉన్న గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ అందరూ హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేసి రెండవ పిఆర్సి పరిధిలోకి పంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని వేతనాలను పెంచాలని నిర్ణయాలతో రాష్ట్ర మహాసభలలో భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పనపై చర్చిస్తారని కావున ఈ రాష్ట్ర మహాసభలను జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, ఎల్లంలు పాల్గొన్నారు.

## చిన్నగూడూరులో జర్నలిస్టుల పరామర్శ, నివాళులు



మరిపెడ, అక్టోబర్12, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో టియుడబ్ల్యూజే (ఐజేయు)రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపల్లి మధు,జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, మహబూబాబాద్ టివి9 రిపోర్టర్ గాడిపల్లి యాదగిరి,టివి5 రిపోర్టర్ గాడిపల్లి శేఖర్‌ల తల్లి గాడేపల్లి దేవకమ్మ మృతదేహానికి స్థానిక ప్రెస్ క్లబ్ ప్రతినిధులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రియాజ్ పాషా,కార్యదర్శి రాంపల్లి వీరాంజి, జర్నలిస్టులు సత్తార్ పాషా,జిన్నా లచ్చన్న,అక్తర్ పాషా, వేణు,గోవర్ధన్, సంజీవ,వెంకన్న తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి దుఃఖంలో భాగస్వాముల య్యారు.గాడిపల్లి దేవకమ్మ గారి మృతి పట్ల స్థానిక మీడియా వర్గాలు సంతాపం వ్యక్తం చేస్తూ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ఘనంగా పాస్టర్స్ డే వేడుకలు




కేసముద్రం,అక్టోబర్ 12: విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పాస్టర్స్ డే వేడుకలు ఆదివారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రం, ఎన్టీఆర్ నగర్ లోని ట్రస్ట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పాస్టర్ పిల్లి కుమార స్వామిని ఆయన సతీమణి సరితను, సీనియర్ పాస్టర్ పిల్లి మత్తయి జీవమ్మలను సంఘ సభ్యులు సన్మానించి,వారి దైవసేవా భక్తిని ప్రశంసించారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ దేవుని పక్షముగా సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నా నని అన్నారు. తనను దైవ సేవకుడిగా గుర్తించి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో సంఘ సభ్యులు దేవుని రాజ్యాన్ని విస్తరించేందుకు, ఆధ్యాత్మిక సేవలో పాస్టర్లు చేస్తున్న నిరంతర కృషిని గుర్తుచేసి కృతజ్ఞతలు తెలిపారు.ఆ తరువాత కేక్ కట్ చేసి పాస్టర్లను సంఘం అభినందించింది.ఈ సందర్భంగా ప్రసంగించిన సంఘ ప్రతినిధులు, డోలి రాములు మాట్లాడుతూ ప్రజల ఆధ్యాత్మిక పురోగతికి పాస్టర్ల సాధన అమూల్యమని పేర్కొన్నారు. దేవుని ప్రేమను సత్య వెలుగుగా పరిచయం చేస్తూ సమాజ సౌభ్రాతృత్వాన్ని పెంచడం వీరి సేవలో ప్రధాన లక్ష్యమని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు దాసరి యాకాంబరం, పిల్లి రాము, ప్రశాంత్, సంతోష్, చేతి వెంకట్రాం నరసయ్య, సిస్టర్ పూస అనసూయ, సౌజన్య,సౌందర్య, పావని, స్వాతి,స్వరూప, కొమరమ్మ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 12 : బయ్యారం మండలంలోని గంధంపల్లి వెనిగళ్ళ జగ్గయ్య ఫంక్షన్ హాల్ నందు నమలపాడు గ్రామ పంచాయతీ రాయకుంట గ్రామానికి చెందిన చిన్నబోయిన సౌజన్య,విజయ్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి మండల అధ్యక్షుడు బొమ్మకంటి రాంబాబు,సురబాక వెంకన్న, ధారా రఘుపతి, భూక్య బాలకృష్ణ, బోడా సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల

# ప్రచారంలో కారు జోరు



### - ప్రజల్లో జోష్ నింపుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ప్రత్యర్థిల వ్యూహాలను గమనిస్తూ బీఆర్ఎస్ ప్రచారం మరింత ముమ్మరంగా కొనసాగుతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మధురానగర్ బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గెలుపే ధ్యేయంగా బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ కార్పొరేటర్ దేదీప్య రావు సమక్షంలో డివిజన్ ఇంచార్జిలతో సమావేశం జరిపి వారికి దిశానిర్దేశం చేసి కాలనీ ప్రజల్లో జోష్ నింపుతూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. ప్రతీ ఓటర్ కి గతంలో మన ప్రభుత్వం కేసిఆర్ ఏం చేశారు ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది అని తెలియపరచాల్సిన అవసరం ఉంది అని అన్నారు. రాబోయే ఉపఎన్నికలో ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేదీప్యారావు అబ్జర్వర్ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పాలకుర్తి మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్ స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాలకుర్తి నియోజకవర్గ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేస్తున్న సియంని విమర్శించడం మూర్ఖత్వం

### - పెద్దినేని వెంకటేశ్వరావు



బయ్యారం మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 12 : బయ్యారం మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వరావు ఆదివారం మీడియాతో మాట్లాడుతు కామారెడ్డి లో జరిగి బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా సియం రేవంత్ రెడ్డి చొరవతో ప్రజా ప్రభుత్వంలో కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో వాటా కల్పించి జీవో జారీ చేస్తే,హైకోర్టు రెండు వారాల గడవుతో స్టే ఇస్తే బిఆర్ఎస్,బిజెపి పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించడం పట్ల పెద్దినేని వెంకటేశ్వరావు అసహనం వ్యక్తం చేశారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్, పన్నెండు ఏండ్లు కేంద్రంలో అధికారంలో బిజెపి పార్టీలు బీసీల రిజర్వేషన్ల కోసం ఏమి చేశారో చెప్పా లన్నారు.ఈ రెండు పార్టీలు బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకం అని కుండబద్దలు కొట్టి నట్లు అర్థం అవుతుందన్నారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేసి స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్ళాలని నిర్ణయం తీసుకోవడం బిసిల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని వెంకటేశ్వరరావు అన్నారు.

## ఉపాధ్యాయుడు యాదగిరికి ఘనసన్మానం

### - మండల వాకర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు



నెల్లికుదురు అక్టోబర్12 మేజర్ న్యూస్ (సూర్య) : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అసిస్టెంట్ బయోసైన్స్ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న పెరుమాండ్ల యాదగిరిజన్మదిన వేడుకలనునెల్లికుదురు నైనాల వాకర్స్ యూనియన్ ఆధ్వర్యంలోజడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలోఆదివారం ఘనంగా నిర్వహించి, ఉపాధ్యాయుడు యాదగిరికి ఘనంగా శాలవా కప్పి పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దండంపెల్లి వెంకట సాయిలు, బచ్చు నాగేశ్వరరావు,తోట రమేష్,సింగరం నాగేంద్రప్రసాద్,బత్తిని నవీన్ కుమార్, సిరాజ్, యాకయ్య,తోట సునీల్, బోడ్డు రవికుమార్, ఏర్పుల యుగేంధర్, నిమ్మకంటి యాదగిరి,తోట సురేష్, ఏర్పుల ఉపేందర్ పాల్గొన్నారు.

# గీత కార్మికులకు వెంటనే ఎక్స్ గ్రేషియో అందజేయాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి
- కేజీ కేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగౌని,జిల్లా అధ్యక్షులు యమగాని
- కేజీ కేఎస్ 5వ,మండల మహాసభకు ముఖ్య అతిథిగా చిలువేరు సమ్మయ్య గౌడ్
- గీత కార్మికులకు మోటార్ సైకిల్,సేఫ్టీ మోకులను వెంటనే అందజేయాలి సమ్మయ్య గౌడ్ చిలువేరు



కేసముద్రం,అక్టోబర్ 12: ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన మాటను నిల బెట్టు కోవాలని కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు యమగాని వెంకన్న గౌని వెంకన్న, చిలువేరు సమ్మయ్య గౌడ్ లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ లో ఏర్పాటుచేసిన కేజీకేఎస్ 5వ,మండల మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికుల కు ఇచ్చిన మాటను నిల బెట్టుకోవాలని,గీత కార్మికులకు రావలసిన ఎక్స్ గ్రేషియా 20 లక్షలు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు సైతం నెరవేర్చాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియో నిధులను వెంటనే అందేలా చూడాలని,గీత కార్మికులకు మోటార్ సైకిల్ లను,సేఫ్టీ మోకులను వెంటనే అందజేయాలని సమ్మయ్య గౌడ్ అన్నారు.కల్లుగీత కార్మిక సంఘం మొదటి నుండి కార్మిక సంఘం చేసిన పోరాటాలను ప్రతి ఒక్క గౌడ బిడ్డ గుర్తుపెట్టుకుని ఏమాత్రం తగ్గకుండా అదే స్ఫూర్తిని తర్వాత తరానికి అందించాలని, రాష్ట్రవ్యాప్తంగా లక్షలలో ఉన్న గౌడ బిడ్డలు వారి యొక్క సత్తా చాటుకునే రోజులు వచ్చాయని ప్రతి బిడ్డ కలిసికట్టుగా కల్లుగీత కార్మిక సంఘం ఐక్యతను ప్రభుత్వానికి చాటి చెప్పేలా చూడాలని ఉన్నారు. కేజీకేఎస్ కు రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉన్నప్పటికీ దానిని బలోపేతం చేయడానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని,అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ లో రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ముందుంటా నని, ప్రతి గౌడ కుటుంబా నికి ఒక కొడుకులా ముందుండిఅన్ని విధాలుగా అండగా నిలబడి కాపాడుకుంటా నని చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు.సమావేశం అనంతరం కేసముద్రం మండల కేజీ కేఎస్ నూతన కమిటీని ప్రకటించారు..అధ్యక్షులు గా బబ్బురి ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు మేడి వెంకటేశ్వర్లు,వంగ సంపత్,కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి జోగు రవీందర్, సభ్యులుగా కదిర సోమయ్య, బుర్ర వెంకన్న, రాంపల్లి వెంకన్న, చిర్లగోని సాయిలు,గడ్డం ప్రభాకర్, గోపగాని వీరన్న, బొమ్మగాని ఎల్లయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ముంజాల కుమార స్వామి, కో కన్వీనర్ మేంచు వంశీ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.



# జాతీయ స్థాయి చెస్ పోటీలకు శివాంశిక ఎంపిక





దంతాలపల్లి,అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం వేములపల్లి గ్రామానికి చెందిన గుండగాని భవాని - సతీష్ దంపతుల కుమార్తె శివాంశిక పదవ తరగతి చదువుతుంది. మహబూబా బాద్ జిల్లా నుండి నిర్వహించిన చెస్ పోటీలో రాష్ట్ర స్థాయికి ఎంపికై ఈ నెల 10,11,12న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనపరిచి, నవంబర్లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. శివాంశిక చెస్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనపరుస్తూ జిల్లాకే పేరు తీసుకువచ్చే విధంగా జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనందుకు గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో కోచ్ అమిత్ పాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలి

## - ఏడీఈ మచ్చ ఐలయ్య



కేసముద్రం అక్టోబర్ 12: విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మచ్చ ఐలయ్య ఆదివారం కేసముద్రం మండలంలోని పెనుగొండ, అన్నారం గ్రామాలలో పొలం బాట,విధ్యుత్ ప్రమాదాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించా రు.ఈ సందర్భంగా ఏడీఈ మచ్చ ఐలయ్య రైతులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు, మోటార్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని అలాగే ఇంటి దగ్గర సైతం ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. దుస్తులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని చెప్పారు. పెనుగొండ గ్రామంలోనీ రైతులకి ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ కి సూచనలు అందించారు. ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడి పోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్, లేదా ఏ ఈ కి సమాచారం అందించాలని కోరారు. విద్యుత్ ప్రమాదాల సమయం లో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలని తెలిపారు. కేసముద్రం, ఇనుగుర్తి సెక్షన్ లో పనిచేస్తున్న ఇంజనీర్లకు, విద్యుత్ సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏడిఈ మచ్చ ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమం లో సబ్ డివిజన్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరామర్శించిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



హనుమకొండ, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ సూర్య : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల మరణించగా హనుమకొండ లోని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి లతో కలిసి దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి



# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- జల్లే జయరాజు
- సిఐటియు, అనుబంధ హామాలి కార్మికుల మండల కమిటీ ఎన్నిక




కేసముద్రం,అక్టోబర్ 12: కేసముద్రం మండల కేంద్రంలోని సిఐటియు ప్రజాసంఘాల కార్యాలయంలో ఆదివారం హమాలీ కార్మికుల మండల కమిటీ సమావేశం కేశబోయిన సంపత్ అధ్యక్షతన జరగగా, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వాలు హమాలి కార్మికుల సమస్యలను విస్మరించాయని, మేము అధికారంలోకి వస్తే హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు చెప్పి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కేసముద్రం మండల హమాలీ కార్మికుల మండల కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కేశ బోయిన సంపత్,జల్లే జయరాజ్ ,ఉపాధ్యక్షులు కందిపాటి విజేందర్ , కోశాధికారి కొండ శ్రీను, సహాయ కార్యదర్శులుగా కాలెపాక వంశీ ,మాతంగి రాజు, కార్యదర్శి వర్గ సభ్యులుగా పయ్యావుల కొమురయ్య, తండ వీరన్న ,బూర యాకయ్య, ఐలయ్య ,వీరన్న ,భాస్కర్ అనిల్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, సిఐటియు సీనియర్ నాయకులు చాగంటి కిషన్ ,సోమారపు ఎల్లయ్య పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ స్క్రీనింగ్ క్యాంపు






మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 12, మేజర్ న్యూస్(సూర్య): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ మాధవపెద్ది వెంకట్ రెడ్డి అన్నారు. ది ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్స్ పిలుపు మేరకు లయన్స్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మానుకోట ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీపీ, షుగర్ స్క్రీనింగ్ పరీక్షలు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి.వీరన్న అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జోన్ చైర్మన్ మాదవపెద్ది వెంకట్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. అనునిత్యం జీవనవిధానంలో చోటుచేసుకుంటున్న మార్పులను అనుసరించి ప్రతి ఒక్కరికి శరీరక, మానసిక ఆందోళనకు గురి కావడం సహజమే అని అన్నారు. దీంతో హైపర్ టెన్షన్స్, మధుమేహం వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వీటిని నివారించడానికి నిత్యం వ్యాయామంతో పాటుగా వైద్యునిపుణుల సూచనలు పాటించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సీనియర్ వైద్యులు డాక్టర్ సిహెచ్. దేవిరెడ్డి మాట్లాడుతూ.. వైద్యంతో పాటు నిత్యం నడక, వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా, మానసికంగా దృఢంగా ఉంటారని చెప్పారు. ఆహార నియమాలు కూడా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ పరకాల రవీందర్ రెడ్డి, సీనియర్ సభ్యులు బవిరిశెట్టి నాగేశ్వరరావు, చౌడవరపు సుధాకర్, పారుపల్లి రమేశ్ బాబు, మాలె కాశీనాథ్, సాదుల సురేష్ బాబు, వాకర్స్ కాఫీ క్లబ్ సభ్యులు ఆకుల రాజు, ఎర్రబెల్లి దేవేందర్ రావు, ముల్లంగి మోహన్ రెడ్డి, చిదిరాల శరత్ కుమార్, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆకుల శంభయ్య, కోశాధికారి తండా సదానందం, బానోతు శారద, పమ్మి వసంత తదితరులు పాల్గొన్నారు.

# కనిపించే దేవుళ్లు డాక్టర్లు

- పేద ప్రజలకు సేవ చేసే మహా భాగ్యం మీకే ఉంటుంది
- మారుమూల గ్రామాల్లో ఉండే ప్రజలకు ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయం
- మంత్రి సీతక్క








ఏటూర్ నాగారం అక్టోబర్ 12 మేజర్ న్యూస్ : మారుమూల గ్రామాల్లో ఉండే నిరుపేద ప్రజలకు సేవ చేయాలని ఈ ప్రాంత సోదరులు తుమ్మ ప్రభాకర్ రెడ్డి తుమ్మ శ్రీధర్ రెడ్డి లు వారి తల్లి తండ్రి లు వారి కుమారుడి జ్ఞాపకార్థం ఈ ప్రాంతములో పేదలకు సేవ చేయాలని ఉద్దేశంతో ఈ లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని మంత్రి సీతక్క అన్నారు అదివారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయిన పల్లి గ్రామంలో కాలోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో తుమ్మ ప్రభాకర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ ను మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన వారు గిట్టక తప్పదు కానీ మనం పుట్టిన ఊరికి ఈ ప్రాంతానికి ఏమీ చేశాం అనేది ముఖ్యమని మంత్రి సీతక్క అన్నారు అనంతరం పాఠశాల లో ఉన్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ తుమ్మ ప్రభాకర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో మెరిసిన ఆణిముత్యం

- మెడికల్ సీట్ సాధించిన నిరుపేద విద్యార్థిని
- 50వేలు ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు




ఏటూర్ నాగారం అక్టోబర్ 12 మేజర్ న్యూస్ : ఏజెన్సీలో" మరో ఆణిముత్యం సాత్విక ,యనమల్ల , ఎంబీబీఎస్ కరీంనగర్ మెడికల్ కాలేజీలో, సీటు సాధించిన, రామన్నగూడెం గ్రామానికి చెందిన, స్వాత్విక నిరుపేద కుటుంబానికి చెందిన వారు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందున ,కాకుల మర్రిలక్ష్మణ్ బాబు ,ఆర్థిక సాయం 50,000 ,ల రూపాయలు వారి కుమారుడు,కాకుల మర్రి సాయి వీరికి ఆర్థిక, సాయం అందించారు, గ్రామం రామన్నగూడెం ,మిత్రులు యువకులు, సర్పంచ్, ప్రోత్సహించిన కాకుల మర్రి ప్రదీప్ బాబు.కోడి వెంకట్ టీచర్, తాడురీ రఘు, నూతి రమేష్ ,పాలకుర్తి శ్రీనివాస్, కోటేశ్వరరావు. దొడ్డ కృష్ణ. కుమ్మరిచంద్రబాబు ,వావిలాల కిషోర్ ,సప్పిడి వెంకట్రాం నరసయ్య ,మెరుగు వెంకటేశ్వర్లు కూనూర్ అశోక్ ,తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రహదారి గుంతలు పూడ్చిన నాయకులు



కొత్తగూడ అక్టోబర్ 12 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండల కేంద్రంలో ఇండియన్ బ్యాంక్ వద్ద కొన్ని రోజులుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న రహదారి గుంతలను ఆదివారం రోజున జెసిబి మరియు ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ యూనియన్ లా ఆధ్వర్యంలో మట్టి పోసి పూడ్చారు. గుంతల వల్ల వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్న నేపథ్యంలోప్రజల సౌకర్యార్థం కోసం ముందుకొచ్చిన జెసిబి మరియు ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ యూనియన్ లు ఈ సామాజిక సేవలో భాగంగా స్వయంగా మట్టి తీసుకొచ్చి, అవసరమైన పని పూర్తి చేశారు. ఈ చర్య స్థానికంగా మంచి స్పందనను తెచ్చుకుంది. ప్రజలు యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిబి ఓనర్స్ అసోసియేషన్ ఉమ్మడి మండలాల, కొత్తగూడ,గంగారం అధ్యక్షుడు షేక్ యాకుబ్ పాషా, ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ కొత్తగూడ అధ్యక్షులు సిద్దబోయిన భద్రయ్య, ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ కోశాధికారి శ్రీరామ్ శ్రీనివాస్ ,దారం జీవన్,సుమన్, గట్టి రాజేష్, నవీన్ , గుంజేడు ముసలమ్మ ఆటో యూనియన్ మండల అధ్యక్షులు అఫ్సర్, నాయకులు మొగిలి,స్వామి, మహమ్మద్ కరీం,కిరణ్, వెంకటేష్, రమేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.





# ఉద్యోగుల హక్కులకై పోరాడుతాం

- టైం స్కేల్ ఉద్యోగు 24న చలో యూనివర్సిటీల సమస్యలపై 16 17న ధర్నాలు
- 24న చలో కొండా లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీ
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్ సారధి రెడ్డి

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 12, మేజర్ న్యూస్(సూర్య): మల్యాల హెచ్ఆర్ఎస్ ల టైం స్కేల్ ఉద్యోగస్తుల మరియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమావేశం ఆదివారం మల్యాల లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ టైం స్కేల్ ఉద్యోగస్తులకు సమస్యల పరిష్కారానికై పోరాడుతామన్నారు రిటైర్డ్ బెనిఫిట్ ఏడు లక్షల 50 వేల రూపాయలు పెంచాలని పదవీ విరమణ వయసు 61 ఏళ్ల వరకు పెంచాలని అన్నారు, టైమ్స్ స్కేల్ కుటుంబాలకు రెగ్యులర్ చేయాలని అన్నారు ఉద్యోగస్తుల గ్రాటవిటీ 3 లక్షల రూపాయలు చేయాలన్నారు. వీరి సమస్యల పరిష్కారానికి 16 17 తేదీలలో ఆందోళన మరియు అక్టోబర్ 24న చలో సిద్దిపేట కొండ బాపూజీ లక్ష్మణ్ యూనివర్సిటీ అన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వేషపల్లి నవీన్ వెలుగు శ్రావణ్ పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న ఇండియా ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వేషపల్లి నవీన్ వెలుగు శ్రావణ్ పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న లింగ్య నాయక్ జలగం ప్రవీణ్ అమీర్ శ్రీరాములు హుస్సేన్ ఇమామ్ చింతకాయల వెంకన్న, ఎల్లయ్య, సూరయ్య, షరీఫ్, ఉపేందర్ సుమన్, యాకమ్మ కతీజ, మల్లికాంబ లచ్చుమ్మ ఐలమ్మ మహబూబి కొమరమ్మ మల్లికాంబ రాములమ్మ పాల్గొన్నారు.






# అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య



కేసముద్రం,అక్టోబర్ 12: అప్పుల బాధ తాళలేక బానోత్ వెంకన్న (37) అనే వ్యక్తి క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. ఆదివారం ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. భూక్యారాం తండాకు చెందిన బానోత్ వెంకన్న అనే వ్యక్తి గత కొన్ని సంత్సరాలుగా మద్యం త్రాగుడుకు బానిసై ప్రతి రోజు అక్కడక్కడ అప్పులు తీసుకోని వచ్చి మద్యం సేవించే క్రమంలో బాగా అప్పులు చేశాడని, ఆర్దికంగా ఇబ్బందులు ఎక్కువ కావడంతో అప్పుల బాధలు భరించలేక ఆదివారం తన వ్యవసాయ భూమి వద్ద గడ్డి మందు త్రాగగా చికిత్స నిమిత్తం అతనిని వెంటనే మహబూబాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి తేజ్యా చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

# పుట్టినరోజున పట్టుచీర అందజేసిన చిన్నారి



నర్సంపేట అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోకి చెందిన కండాక్టర్ గొలనకొండ వేణు, చైతన్య దంపతుల కనిష్ట కుమార్తె ఆరాధ్య 9వ,పుట్టినరోజు సందర్భంగా ఆదివారం రోజున గురిజాల గ్రామ పారిశుద్ధ్య కార్మికరాలు పాకాల రేణుకకు "ది చెన్నై షాపింగ్ మాల్ హనుమకొండ" వారి పట్టుచీర అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. గ్రామ పంచాయితీ పారిశు ద్ధ్య కార్మికులు గ్రామంలో పారిశు ద్ధ్యాన్ని, పరిశుభ్రతను నిత్యం నిర్వహించడంలో చేస్తున్న సేవలను వారు గుర్తించి, వారిని గౌరవించాలనే ఉద్దేశంతో తమ పిల్లల పుట్టినరోజున ఒకేసారి అందరికి కొత్త దుస్తులు అందజేసి వదిలేయకుండా, శాశ్వతంగా తన తుది శ్వాస ఉన్నంత వరకు నిరంతరాయంగా వారికి పంపిణీ చేయడానికి వినూత్నంగా శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది జనవరి 30న తమ కుమారుడు అర్జున్ పుట్టినరోజున ఈ కొత్త కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. ఇట్టి వినూత్న కార్యక్రమానికి గ్రామస్తులు, తోటి ఉద్యోగులు వేణు దంపతులను ప్రశంసిస్తున్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు



ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 12 (మేజర్ న్యూస్) : ములుగు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క ఎస్ఎస్ తాడ్వాయి మండలంలోని మేడారంలో శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 ఏర్పాట్ల పై ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నందున, ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో వెల్లడించారు.

# డైలీవేజ్ వర్కర్ల సమ్మె లో ప్రభుత్వం జోక్యం చేసుకోని పరిష్కరించాలి

- హాస్టల్ వర్కర్స్ యూనియన్ తో వెంటనే చర్చలు జరపాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి బి సాంబశివ డిమాండ్



ఏటూరు నాగారం అక్టోబర్ 12 మేజర్ న్యూస్ : గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని హాస్టల్స్, ఆశ్రమ పాఠశాల లో డైలీ వైజ్ వర్కర్లుగా పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మె 31 వ రోజుకు చేరుకుంది. ఈ రోజు సమ్మె కి పూర్తి మద్దతు తెలుపుతూ సిపిఎం జిల్లా కార్యదర్శి జిల్లాబి సాంబశివ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కర్లు గత 31 రోజులుగా సమ్మె చేస్తుంటే సమస్య పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేయడం తగదని వెంటనే వారి యొక్క ప్రధానమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం యూనియన్ నాయకులతో చర్చలు జరపాలి అని అన్నారు. వేతనాలను పెంచాల్సిన ప్రభుత్వం తగ్గిస్తూ జీవో నెంబర్ 64ను తీసుకురావడం దుర్మార్గం అని అన్నారు. అర్హులైన అందరికీ టైం స్కేల్ అమలు అయ్యేటట్టుగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల ను డైలీ వేజ్ నుండి ఔట్ సోర్సింగ్ చేసే ఆలోచన విరమించుకోవాలని అన్నారు. మీ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆద్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్ కార్యదర్శి రత్నం రాజేందర్, రఘుపతి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి, వర్కర్ లు ఎం నాగలక్ష్మి, భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, సమ్మక్క, విజయ లక్ష్మి, రాజు, సూర్యతేజ, ఇందిరా, సుమలత, సాంబయ్య, శివకృష్ణ , జంపయ్య , నాగమణి, సారిబాబు తదితరులు ఉన్నారు

# నిర్లక్ష్యం నీడలో పటిష్ట భద్రతలేని జనగామ సబ్ జైల్

- జనగామ సబ్ జైల్లో ఖైదీలకు భద్రత కరువు
- వారాల రమేష్ అనే ఖైదీ బ్లీచింగ్ పౌడర్ తాగి ఆత్మహత్య
- జైలు అధికారుల నిర్లక్ష్యమే నా భర్త మరణానికి కారణం: మృతుడి భార్య వారాల హైమ

దేవరుప్పుల అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): జనగామ సబ్ జైలులో వారాల మల్లేష్ అనే రిమాండు ఖైదీ మృతి చెందాడు. జైలులో బ్లీచింగ్ పౌడర్ తాగి ఆత్మహత్య చేసుకున్నాడని జైలు అధికారులు చెబుతుండగా అతడి మృతిపై తమకు అనుమానాలు ఉన్నాయంటూ బంధువులు ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన వారాల మల్లేష్ సెప్టెంబర్ 23వ తేదీన అదే గ్రామానికి చెందిన పడకంటి బ్రహ్మచారి అనే వ్యక్తిని కర్రతో కొట్టగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో నిందితుడైన వారాల రమేష్ పై కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన ఎస్సై సృజన్ కుమార్ నిందితుడు వారాల రమేష్ ను అక్టోబర్ 8వ తేదీన రిమాండ్ నిమిత్తం జనగామ కోర్టులో హాజరు పరచగా కోర్టు అతనికి రిమాండ్ విధించింది. ఆనాటి నుండి జనగామ సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో అతను బ్లీచింగ్ పౌడర్ ను నీటిలో కలుపుకొని తాగి ఆత్మహత్య చేసుకోగా జైలు అధికారులు గుట్టుచప్పుడు కాకుండా చికిత్స నిమిత్తం జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అతని పరిస్థితి విషమించిందని డాక్టర్లు తెలుపగా, మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి వారాల మల్లేష్ మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. రమేష్ మృతి చెందిన విషయాన్ని సబ్ జైల్ అధికారులు వారి బంధువులకు సమాచారం అందించారు. దీంతో మృతుని భార్య వారాల హైమ వారి బంధువులు హుటాహుటిన అక్కడకు చేరుకుని రోధిస్తూ సబ్ జైలు అధికారుల నిర్లక్ష్యమే నా భర్త మరణానికి కారణం అంటూ సబ్ జైలు ముందు మృతుని కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. అనంతరం మృతుడి భార్య హైమ జనగామ డిసిపికి సబ్ జైల్ అధికారులపై ఫిర్యాదు చేసినట్లు మృతుడి బంధువులు సమాచారం అందించారు.

**జనగామ సబ్ జైల్ ముందు బంధువుల ఆందోళన**

వారాల రమేష్ మృతిపై జనగామ సబ్ జైలు అధికారులు గోప్యత పాటించి పరిస్థితి విషమించే వరకు అధికారికంగా ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంతో రమేష్ బంధువులు, పలు ప్రజా సంఘాల నాయకులు సబ్ జైలు ముందు ఆందోళన చేపట్టారు. పటిష్ట భద్రత కలిగిన సబ్ జైలులో ఓ ఖైదీ ఆత్మహత్య ఎలా చేసుకుంటాడని, దీనిపై జైలు అధికారులు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వారు ఆందోళన చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసు ఉన్నతాధికారులు, జైలు అధికారులు సబ్ జైలు వద్దకు చేరుకుని రమేష్ బంధువులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు. పోలీసు ఉన్నతాధికారుల విచారణలో వాస్తవాలు వెలుగు చూస్తాయని, అంత వరకు ఓపిక పట్టాలని జైలు అధికారులు పోలీసులు వారిని శాంతింపజేశారు.



# పోలియో కేంద్రాల ఆకస్మిక తనిఖీ

- పోలియో చుక్కల ప్రోగ్రాం ప్రారంభించిన ఆత్మకూరు మండలం అభివృద్ధి అధికారి ఎం శ్రీనివాసరెడ్డి
- మండలంలో పోలియో చుక్కల ప్రోగ్రాం 96 శాతం విజయవంతమైంది
- ఆత్మకూరు మండల వైద్యాధికారి డాక్టర్ కె. స్పందన





ఆత్మకూరు అక్టోబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం ఆత్మకూరు విలేకరుల ఉద్దేశించి మండల వైద్యాధికారి డాక్టర్ కె. స్పందన మాట్లాడుతూ మండలం లో ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కల ప్రోగ్రాం ఎస్ ఎన్ ఐ డి ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల అభివృద్ధి అధికారి ఎం. శ్రీనివాసరెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించుచూ పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని తెలియజేశారన్నారు. ఆత్మకూరు మండలం లో 19 పోలియో కేంద్రాలలో కొన్నింటిని రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారన్నారు. ఏఎన్ఎం ఆశాల పనితీరును పరీక్షించారు . మండలంలో 96 శాతం 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశామన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలియో చుక్కలు వేసినట్లు తెలియజేశారు. పల్స్ పోలియో కార్యక్రమం ప్రశాంతంగా ముగిసినట్లు, 13 ,14 తేదీలలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు పిల్లలకి ఏఎన్ఎంలు ఆశాలు వేస్తారని డాక్టర్ కే. స్పందన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ,సూపర్వైజర్లు,ఎన్ఎంలు, ఆశాలు, ఏడబ్ల్యుటిలు పాల్గొన్నారు.

# ఆపదలో స్నేహితురాలి కూతురు

- బాల్య స్నేహితురాలకు భరోసాగా బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు





కొడకండ్ల, అక్టోబర్ 12మేజర్ న్యూస్ (సూర్య) : స్నేహితురాలు కూతురు అనారోగ్యంతో బాధ పడుతుంది ఉంది అని తెలిసి కేవలం 24 గంటల వ్యవధిలోనే "లక్షా ఐదువేల నాలుగు వందల రూపాయలను" తన తోటి స్నేహితులు తో స్థానికంగా జనగాం జిల్లా, కొడకండ్ల మండల కేంద్రము లో ఏర్పాటు అయిన లిబెస్ట్ ఫ్రెండ్స్ సోసైటీ అధ్వర్యంలో అధ్యక్షులు ప్రసన్న కూమార్ కి తెలియగానే బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ వాట్సాప్ గ్రూప్ లో మరియు ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ మరియు కొడకండ్ల గ్రామ పెద్దలు, మరియు జడ్.పి.హెచ్.ఎస్ మిత్రుల సహకారంతో 1,05,400 ను బెస్ట్ ఫ్రెండ్స్ సోసైటీ ఆధ్వర్యంలో కలెక్ట్ చేయడం జరిగింది. రెండో శనివారం రోజున తోటి మిత్రులతో కలిసి హైదరాబాదులో ని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి పాపని మరియు తల్లి తండ్రులను పరామర్శించడం తో పాటు కలెక్ట్ చేసిన 1,05,400 రూపాయలను అందించి మరియు స్థానిక డాక్టర్లతో పాప ఆరోగ్యం గురించి మాట్లాడి తల్లి తండ్రులకు ధైర్యం తెలపడం జరిగింది ఈ సందర్భంగా తల్లి తండ్రులు ఇద్దరు కూడా బెస్ట్ ఫ్రెండ్స్ సోసైటీ ద్వారా అందించిన పైసలు కంటే వారు చూపించిన ప్రేమను మరియు మాకు అందించిన ధైర్యాన్ని మా జీవితం లో మర్చిపోలేము అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో అధ్యక్షులు ప్రసన్న కూమార్, ఉపాధ్యక్షులు నర్మెట మమతా రాణి, ఎరుకలి రాజు, రవి చిలుసాని పెటిక, కోశాధికారి గుర్రం రమేష్, కార్యదర్శులు పసునూరి సురేష్, వల్లూరి ఉపెందర్, సహాయకార్యదర్శి. మైలపాక అంజి, సలహాదారులు. కొండ్రాతి, నరేష్, ఎన్నం, అంబదాస్, ఈ రెంటి నిర్మల, అరుణ్ తదితరులు పాల్గొన్నారు..

# ఇష్టారాజ్యంగా మట్టి మాఫియా?

- ప్రభుత్వ ఆదాయానికి గండి
- సొమ్ము చేసుకుంటున్న దళారులు
- ఇందిరమ్మ ఇండ్లకంటూ ప్రైవేటు దందా
- పట్టించుకోని అధికార యంత్రాంగం



పెద్దవంగర: అక్టోబర్ 12 (సూర్య న్యూస్) : మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో మట్టి మాఫీ మాఫియా ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రైవేట్ దందాకు దారి మళ్లిస్తూ దళారులు సొమ్ము చేసుకుంటున్నారు దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ రెట్టింపు రేట్లతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇబ్బందికరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. మరి అధికారులు ఏమైనట్టు ఇంత మట్టి మాఫియా, మితిమీరిపోతున్న కానీ అధికారులు నిమ్మకు నీరెత్తన్నట్లుగా వ్యవహరిస్తున్నారంటే మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం ఉన్నదని ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. తూతూ మంత్రంగా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో 2000 చలానా కట్టించి, ప్రైవేట్ గా మట్టి మాఫియాను కొనసాగిస్తున్నారు. మరి ఈ దళారి వ్యవస్థను ఆపేదెల అనే సందిగ్ధం ప్రజలలో నెలకొన్నది. ప్రైవేట్ వెంచర్లు, ఫంక్షన్ హాల్స్ కాకుండా ఇతరాత్రా ప్రైవేట్ దందాలకు తెర లేపుతూ మట్టి మాఫియా దళారులు అధికార యంత్రాంగాన్ని బురిడీ కొట్టించి ఎస్సారెస్పీ కాల్వకు ఉన్న మట్టిని మొత్తం గద్దల్లాగా తోడేశారు. ఒక్కసారి ఎస్సారెస్పీ కెనాల్ పెద్దవంగరకు వెళ్లి చూస్తే పరిస్థితి అర్థమవుతుంది మరి ఈ పరిస్థితి ఎందుకు దాపురించింది అధికార యంత్రాంగం లోపమా? లేక అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారా? అనేది ప్రజలకు తెలియాల్సి ఉంది. ఇప్పటికైనా ఈ యొక్క దళారి వ్యవస్థను రూపుమాపి ప్రభుత్వానికి ఆదాయాన్ని చేకూర్చి పేద ప్రజలకు లబ్ధి జరిగేలా చూడాలని ఆశిస్తున్నారు.



## జల్ జంగిల్ జమీన్ కోసం పోరాడిన యోధుడు కొమురం భీం


### - తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్





గోవిందరావుపేట, అక్టోబర్ 12 (మేజర్ న్యూస్ సూర్య) : పేద ప్రజలకు, ఆదివాసీలకు జల్, జంగిల్, జమీన్ కోసం పోరాడిన యోధుడు కొమురం భీం అని ఆదివాసీ ప్రజా సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ అన్నారు. కొమురం భీం 85వ వర్ధంతి సందర్భంగా మండలంలోని పసర గ్రామంలో ఆదివారం కొమరం భీం విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరిచిన ఐదవ, ఆరవ షెడ్యూల్ ల ప్రకారం హక్కులు పొందేందుకు భీం ఏనాడో ఉద్యమించారన్నారు. ప్రత్యక్ష సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని నిజాం రాజ్యంపై ఉద్యమాలు చేశారన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటుకు నినాదాలైన నీళ్లు, నిధులు, నియామకాలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలు, ఆదివాసీ ఉప తెగల చైతన్యం రావాలన్నారు. తుడుందెబ్బ పేదలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, ఆదివాసీ నాయక పోడ్ దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షుడు దబ్బ సుధాకర్, మాదిగ దండోరా జాతీయ నేత నెమలి నర్సయ్య మాదిగ, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ములుగు జిల్లా కమిటీ సభ్యులు చింత కృష్ణ, బొల్లం సారయ్య, కూరాకుల సమ్మయ్య, దుగ్గారపు వీరభద్రం, ఎస్.వెంకటరత్నం, చీమల శివకుమార్, చింత వెంకటేష్, చందా మహేష్, ఈక జగ్గారావు, వట్టం సురేష్, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

## పాండవుల గుహలను సందర్శించిన వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ క్యాంప్ విద్యార్థులు



రేగొండ, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య): వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ క్యాంప్-2025లో భాగంగా రామప్ప దేవాలయం వద్ద శిక్షణ పొందుతున్న విద్యార్థులు మండలంలోని ప్రసిద్ధ పాండవుల గుహలను ఆదివారం సందర్శించారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ప్రొఫెసర్ పాండురంగారావు, శ్రీధర్ రావు ల సమన్వయంతో జరుగుతున్న పది రోజుల హెరిటేజ్ క్యాంప్‌ను పర్యాటకశాఖ,తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిర్వహిస్తున్నారు. శిక్షణలో భాగంగా ఐదవ రోజు విద్యార్థులు పాండవుల గుహల పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ పాండవుల గుహల చరిత్ర, శిల్ప సంపద, పౌరాణిక నేపథ్యాన్ని విద్యార్థులకు వివరించారు. క్యాంప్ కోఆర్డినేటర్ శ్రీధర్ రావు పర్యవేక్షణలో జరిగిన ఈ పర్యటనలో స్థానికుడు రావుల తిరుపతి మార్గదర్శకత్వం వహించారు. గుహలలోని ముఖ్య ప్రదేశాలను విద్యార్థులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు, శ్రీధర్ రావు, శ్రీనివాస్, డాక్టర్ కృష్ణ సూర్య కిరణ్, అటవీ శాఖ సిబ్బంది రావుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలను నిలదీయాలి

- హామీల విస్మరణపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు
- గీసుగొండలో జోరుగా కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ



గీసుగొండ అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య)అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన నయవంచనపై అవగాహన కల్పించేందుకు బీఆర్ఎస్ పార్టీ తీసుకువచ్చిన కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమం గీసుగొండ మండలంలో ముమ్మరంగా సాగుతోంది.స్థానిక బీఆర్ఎస్ నేతలు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్నారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు మాట్లాడుతూ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చేవరకు కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలను కోరుతున్నారు.బాకీ కార్డులో మహిళలకు నెలకు రూ.2500 హామీ మేరకు 22 నెలకు రూ.55వేల బాకీ, వృద్ధులకు పెన్షన్ నెలకు రూ.4000 హామీ 22 నెలలకు రూ.44 వేల బాకీ, వికలాంగుల పెన్షన్ నెలకు రూ.6000 హామీ రూ.44 వేల బాకీ, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం బాకీ, రైతు భరోసా 4 ఎకరాలకు రూ.76,000 బాకీ, రుణమాఫీ రూ.2లక్షల బాకీ, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు బాకీ, విద్యా భరోసా కార్డు విద్యార్థులకు రూ.5లక్షల బాకీ పేరిట.. కార్డుల పంపిణీ జరుగుతుంది. నియోజకవర్గంలోని ప్రజలందరకీ కాంగ్రెస్ బాకీ కార్డులను పం పిణీ చేస్తామని బీఆర్ఎస్ నేతలు తెలిపారు.కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి చల్లా వేణుగోపాల్ రెడ్డి,మాజీ సర్పంచులు అంకతీ నాగేశ్వరరావు,పుంద్రు జైపాల్ రెడ్డి ,నాయకులు రవీందర్ రెడ్డి,గురం రఘు,శ్రీనివాస్,జవహర్ లాల్,కృష్ణ. రాజయ్య, రమేష్, తిరుపతి, సాంబయ్య, భద్రు,యూత్ నాయకులు పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింగ్ గోయల్ కు విలువైన అభిప్రాయాలు తెలియజేసిన నల్ల శ్రీరామ్



దేవరుప్పుల అక్టోబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): జనగాం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకత్వంలో ఏఐసీసీ అబ్జర్వర్ శక్తి సింగ్ గోయల్ ను ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ తన విలువైన అభిప్రాయాలను తెలియజేసి, పార్టీ బలోపేతం దిశగా చర్చలు జరిపారు.

# తల్లి చేతుల్లోనే దేశ భవిష్యత్తు..

- 800ల ఏళ్ల చారిత్రక రామప్ప
- వందల ఏళ్ల మేడారం తల్లుల ఘన చరిత్ర మనది
- రాష్ట్రీయ సేవికా సమితి తెలంగాణ ప్రాంత సహ కార్యవాహిక జాయింట్ సెక్రటరీ భాస్కర్ లక్ష్మీ



ములుగు, అక్టోబర్ 12,(మేజర్ న్యూస్ సూర్య) భారతీయ తత్వం తల్లితో ముడిపడి ఉందని, తల్లి చేతుల్లోనే దేశ భవిష్యత్తు నిర్మితమవుతుందని రాష్ట్రీయ సేవికా సమితి ప్రాత సహ కార్యవాహిక పాలగుమ్మి భాస్కర్ లక్ష్మీ అన్నారు. ములుగు జిల్లాలో 800ల ఏళ్ల చారిత్రాత్మకమైన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప రామలింగేశ్వర స్వామి ఆలయం, ఆదివాసీ గిరిజనుల దైవం సమ్మక్క సారలమ్మలు పుట్టిన నేల అని కొనియాడారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ సేవికా సమతి భూపాలపల్లి ములుగు జిల్లాల కార్యవాహిక వాంకుడోతు జ్యోతి ఆధ్వర్యంలో మండలంలోని జంగాలపల్లి బ్రాహ్మణి పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి భాస్కర్? లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతీ రెండేళ్ల కోసారి జిల్లాలోని మేడారంలో జరిగే వనదేవతల మహాజాతర ఆధ్యాత్మిక చరిత్రలో విశిష్ఠ స్థానాన్ని పొందిందన్నారు. నాలుగు రోజులపాటు ఆధ్మాత్మిక శక్తి తరంగంలా పూజలు అందుకేనే అమ్మవార్లు భక్తుల కోర్కెలు తీర్చుతారన్నారు. భారతదేశానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకువచ్చిన కాకతీయుల రామప్ప రామలింగేశ్వర స్వామి ఆలయం తెలంగాణకు గర్వకారణమన్నారు. అమ్మవార్లపై భక్తులు చూపించే విశ్వాసం సామూహిక చైతన్యం, సమానత్వానికి నిదర్శనమన్నారు. బాలికలు, మహిళలు విద్యతో ఎదగాలన్నారు. దేశ అభ్యున్నతికి విద్య, సేవ, సంస్కారం, సమానత్వం మూల సూత్రాలని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ ఆత్మరక్షణ, ధర్మరక్షణ, దేశరక్షణలో ముందుండాలని, సమాజంలో మార్పుకోసం కృషి చేయాలన్నారు. 1936లో లక్ష్మీబాయి కేల్కర్ రాష్ట్రీయ సేవికా సమితిని ప్రారంభించారని, 2036లో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోబోతున్నామన్నారు. శివాజీ తల్లి జిజియా బాయి స్ఫూర్తిగా బాలల్లో ధైర్యం, దేశభక్తి నింపుతూ పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో 150మంది సేవికా సమితి సభ్యులతో పాలు, మహిళలు, ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు పాల్గొన్నారు.



## బంగారు పతకం సాధించిన దీప్తికి అభినందనలు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి





పర్వతగిరి ( అక్టోబర్ 12 సూర్య న్యూస్ ):పారా అథ్లెట్ జీవంజి దీప్తి ఆస్ట్రేలియాలో బ్రిస్బేన్ లో జరుగుతున్న విర్ట్యూస్ వరల్డ్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2025 లో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన అథ్లెట్ జీవంజి దీప్తి ఆదివారం జరిగిన ఫైనల్స్ లో గోల్డ్ మెడల్ సాధించింది .ఈ విషయం తెలుసుకొని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్వతగిరి మండల ముద్దుబిడ్డ పారా అథ్లెట్ జీవంజి దీప్తి కి మరియు దీప్తి కోచ్,వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియ జేశారు .మరెన్నో పథకాలు సాధించాలని కోరుకుంటూ దేశ నలు మూలల కాకతీయ గడ్డ పై దీప్తి పేరు తార స్థాయి లో నిలవాలి అని హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష రేసులో పిప్పాల రాజేందర్





భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 12 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్షలకు, అభిప్రాయాలకు న్యాయం చేయాలని, పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా కృషి చేయాలన్న ఉద్దేశ్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో 2008 నుంచి 2014 వరకు యూత్ కాంగ్రెస్ లోపని చేయడం జరిగిందని 2021 లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుగా పనిచేసి పార్టీకి సేవలందించే క్రమంలో నన్ను గుర్తించిన పార్టీ నాకు భూపాలపల్లి కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించడం జరిగిందని ప్రతిపక్షాలు నాపై చాలా కేసులు పెట్టాయని. మా పార్టీ జెండా పట్టుకున్న పార్టీ కార్యకర్తలకు నేను మద్దతుగా నిలిచానని ఆయన అన్నారు ప్రస్తుత ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు నేతృత్వంలో భూపాలపల్లిలో నిర్వహించిన పాదయాత్రలో, బహిరంగ సభలో అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే గుడ్డు టమాటా ల దాడి చేయించినప్పుడు అడ్డుకోవడం జరిగిందని ఆ సంఘటన తర్వాత నాపై రెండు తప్పుడు అక్రమ కేసులు బనాయించారని దీని వల్ల నేను చాలా ఇబ్బంది పడ్డాననీ ఈవిదంగా పార్టీలో వివిధ స్థాయిలలో పనిచేసిన అనుభవం కలిగి ఉన్నానని తెలిపారు.పార్టీ సిద్ధాంతాల పట్ల నాకు నమ్మకం ఉందని తెలిపారు.పార్టీని గ్రామ స్థాయిలో నుండి జిల్లా స్థాయివరకు మరింత బలోపేతం చేసి, యువత, మహిళలు, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాలను పార్టీలో చేర్చడం ద్వారా మళ్ళీ కాంగ్రెస్ ప్రభావాన్ని నెలకొల్పేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు.ఈ బాధ్యతను నా మీద వేయాలని కోరుతూ జిల్లా నిబద్ధ కార్యకర్తలు, నాయకులు,పెద్దల ఆశీర్వాదం కోరుతున్నానని జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే నా అభ్యర్థిత్వాన్ని ప్రజాస్వామ్యపరంగా పరిశీలించి, తగిన మద్దతును ఇవ్వాలని రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చేయూత



రాయపర్తి,అక్టోబర్ 12(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని సన్నూరు గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన కొత్తోజు సోమయ్య చారీ,వంగ యాకంత, చెరిపేల్లి రాములు ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు ఒక్కో కుటుంబానికి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను అందించి చేయుతనిచారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్,ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఉబ్బని సింహాద్రి,మాజి సర్పంచ్ నలమాస సారయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమాళ్ళు,మాజీ ఉప సర్పంచ్ పయ్యాల కొమురుమళ్ళు,చిన్నపాక శ్రీను, వంగళ ఐలయ్య, చిన్నపాక వెంకన్న, తండల రాజు, రాపాక మురళి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 12,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామంలో ఎస్సీ కంపోనెంట్ ఫండ్స్ నుండి చేరిపెల్లి దళిత వాడలో ఆదివారం 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజి వైస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుగాల వెంకటేశ్వర్ రెడ్డి, మాజి సర్పంచ్ లు గుండె విమలనర్సయ్య, తాటికొండ కుమారస్వామి, నేరెళ్ల రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాస్కుల కిరణ్,పీఏసీస్ డైరెక్టర్ చల్ల సత్తిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాస్కుల జితేందర్, గుండె అనిల్, కత్తుల రవి,ఎండి రజాక్, వీరగోని రాజు, గౌడ సంఘ అధ్యక్ష, ఉపాధ్యాక్షులు వీరగోనినారాయణ గౌడ్, సముద్రాల యాదగిరి,నాయకులు ఇనుగాల సోమసుందర్ రెడ్డి, చీమల కుమారస్వామి,కత్తుల గాలయ్య, వీరగోని సత్యనారాయణ, వీరగోని సత్తయ్య, చేరిపెల్లి రమేష్, కత్తుల యాకయ్య, చేరిపెల్లి శేఖర్, చేరిపెల్లి నాగరాజు, చేరిపెల్లి రాజయ్య పాల్గొన్నారు.